16 పేజీలు సంపుటి 6 సంచిక 12 ఆనవ్య ప్రచారంగల సినీ పక్షపత్రిక 1-12-77 1 రూపాయి

కాగడా

అవును, నారేటు రెండు లక్షలు: భానుమతి

అయ్యయ్యో, జయమాలినికి కూడా సిగ్గా

సిరిసిరిమువ్వ దర్శకుడూ, యాక్షన్ పిక్చరూ

అక్కినేని భవిష్యత్తు: ఒక పరిశీలన



పుట్టుమచ్చ అక్కడ పెట్టుకోవడంలోనే వుంది గమ్మత్తంతా. అక్కడపడ్డచూపు విధిగా ఆ క్రిందకువచ్చి తీరాలి. స్త్రీత్వం రెండుగా చీలిన ప్రాంతాలు పెద్ద ఎస్సెట్సు చలనచిత్ర పరిశ్రమను నమ్ముకున్న ఆడపిల్లలకు. భాస్కరచిత్ర వారి 'మేలుకొలుపు' లో చూడదగ్గ హలం స్పేర్ పార్ట్సివి!

సొంత స్టూడియోలో కృష్ణ ఛత్రపతి శివాజీ

ఎడిటర్కు మెయిల్

పి. హెచ్. నారాయణ—సంగారెడ్డి శర్మాజీ! ఇన్నాళ్ళకి మనకో చెలికాడు దొరికాడు. స్వర్గీయ కెన్నడీ చనిపోయే నాటికి 1063 మంది అందాల భామలతో ఆడుకున్నాడట! కామెంట్ ప్లీజ్?

చెప్పుకోడుగాని జేబులో డబ్బూ పేరు ప్రఖ్యాతులూవున్న ప్రముఖుల్లో నూటికి తొంభై మందికుంటుంది ఆ సంఖ్య. చిన్నప్పుడు అంటే సరిగ్గా జ్ఞానం రానప్పుడో ఆఫీసరుగారి భార్య అమాంతం మీదకులాక్కుందని చెప్పానే—అప్పట్నుంచి నిన్నగాక మొన్న అశోకాలో అరబాటిల్ మందుతో అదరగొట్టిన అనంతలక్ష్మిదాకా లెక్కేసుకుంటే ఓటర్లలిస్టులా అంతకు రెట్టింపుకు దేకుతుంది మనచిట్టా! రోళ్ళూ రోకళ్ళూ అయినా అరుగుతాయోమోగాని భగవంతుడిచ్చిన యీ సరుక్కు అరుగుడూ నలుగుడూ వుండదు!

హిందీనటి రేఖ అమితాబచ్చన్ పొందులో లభించే మజా మరెక్కడా లభించలేదంది. మనతెలుగు నటీమణుల్లో ఒక్కరూ ఫలానా నటుడి పొందులో మజా గురించి చెప్పుకోరేమి?

అందుకు గట్స్ కావాలి! మనం ఒప్పుకుంటామని తెలిస్తే అసలింకా మేం పెద్దమనుషులం కా(లే)దనికూడా చెప్పగలరు!

"నేనప్పుడు హైస్కూల్లో చదువుకుంటున్నాను. ఓ బోయ్ ఫ్రెండ్ యింటికితీసుకెళ్ళి ఏదేదో చేశాడు. ఆ అనుభవాన్నీ ఆనందాన్నీ జీవితంలో మరచిపోలేను" అంది జీనత్ అమాన్. మీ వ్యాఖ్య?

సెక్సులో తొలి అనుభవం, ఆకలేసినప్పుడు తొలిముద్ద బలేరుచిగా వుంటాయి. ఆ తర్వాత లభించే అనుభవాలు తర్వాత ముద్దలాటివే!

మందలపు రోశయ్య—బండ్లవారిపాలెం నీకు కిందదికావాలా పైదికావాలా అని అడుగుతుంది గడుసుపిల్లాడులో మీనా కుమారి నాగేష్ను. మొదలయితే యిరుకు అని చెబుతుంది. అంతేనంటారా?

ఒళ్ళు విపరీతంగా ఉబ్బిపోయినచోట లూజుండదు యిరుకేతప్ప—టాక్లో!

శోభన్బాబు కూడా తెగబాదేశాడు మంజుల్ని పిర్రలమీద గడుసుపిల్లోడులో. పిర్రలమీద పడ్డారేమిటి హీరోలంతా?

మరోచోట బాదితే చేతులు పొడవుతాయగనక!

అమెరికాలో నగ్నసౌందర్య పోటీలు పెడుతున్నారట. మనదేశంలోకూడా ఏర్పాటు చేస్తే?

కోరిక చస్తుంది జనాభా తగ్గుతుంది!

బుల్లెట్లో మాలాసిన్హా రొమ్ములు బయట పారేసి బాగా చూపించింది. అటొకటీ యిటొకటీ జారిపోయాయి. ఎందువల్ల?

కష్టపడి కష్టపడి దాచుకున్న పన్నెండు



ఆ చేతులు వున్నచోటఅలానిలబడిపోయినప్పుడే కాస్తగేప్ తీసుకుని ఆచూపు చూడగలదు పడుచుపిల్ల. చేతులు కదలికల్లో పడ్డాయా చెప్పకుండా మూతబడతాయి ఆ కళ్ళు. అది స్త్రీ ప్రకృతి. మధ్య మధ్యలో ఒక్కొక్కక్షణం గేప్ యివ్వడం రసికమైన పురుషుడి లక్షణం. 'చల్ మోహనరంగ' లో చూడచ్చు కృష్ణతో యీ దీపను!



నూటికి తొంభైమంది ఆడవాళ్ళకి సోడాకాయిలో గోళీ అంతకూడా వుండదు మెదడు. మగవాడికి కంచంలో అన్నంపెట్టి మొదలెడతారు సోది అది కావాలనీ ఇదికావాలనీ. జయచిత్రలాటి కొందరికి మెదడు పదునుగా పనిచేస్తుంది. ఏది కావాలన్నా బెడ్రూమ్ను పరమ ప్రశస్తంగా భావిస్తారు వాళ్ళు. అక్కడ సాధింపబడనిదంటూ ఏదీవుండదు. చూద్దాం 'ఆత్మీయుడు' లో అక్కినేని ఏదిచ్చి ఏది పుచ్చుకుంటాడో!

లక్షలు ఇన్కంటాక్స్వాళ్ళు పట్టుకుపోగా, నగలన్నీ పట్టుకుపోయారు యెన్ఫోర్స్మెంటువాళ్ళు గోల్డు కంట్రోల్ యాక్టుక్రింద! డబ్బున్న ఆడది బొద్దుగా ముద్దుగా వుంటుంది. అది పోయిందా, యిక అంతే తోటకూర కాడల్లా వాలిపోతాయి అవీ యివీ ఆదీ కూడా!

తారల సైజులు ఒక్కొక్క చిత్రంలో ఒక్కొక్కలా వుంటాయి. కారణం?

ఒరిజనల్స్ లేనప్పుడు యించక్కా ఎప్పుడే సైజులు కావాలో అవిపెట్టుకోవచ్చు!

చాలామంది తారలకు నడుందగ్గర ముడతలు పడుతుండటానికి కారణం?

తక్కిన భాగాలన్నీ సుఖానుభవిస్తుంటే పాపం కష్టమంతా భరించేది ఆ ఒక్కభాగమే!

దీప ముందుకంటె వెనకలు మూడురెట్లు పెంచేసుకుంటోంది. ఇలా పెంచుకుంటూ పోతే....?

మరేమీ యిబ్బంది లేదు. తనకంటె అవే సంపాదిస్తాయి మరింత మరింత. ఆడదాని సీటెంత పెద్దదిగా ఎదిగితే మజాలో మగవాడికంత ముచ్చట!

నాగేశ్వర్రావూ కృష్ణా కలిసి నటిస్తున్నారని ఒకపత్రికలో చదివాను. నిజమేనా?

లక్షసార్లు చెప్పాను, యీ పరిశ్రమలో అసంభవాలన్నవేవీ వుండవని! అటునుంచి ప్రయత్నాలు జరుగుతున్న మాట నిజం!

కృష్ణను మోసగాళ్ళకు మోసగాడు వంటి కౌబాయ్ చిత్రం తియ్యమని చెప్పండి....?

కౌబోయ్ చిత్రం కాదుగాని దొంగల దోపిడీ పెద్దపెద్ద గుర్రాల కథే! చిలకమ్మకొత్తల్ని స్పష్టంగా లెక్కలు కట్టుకోవచ్చు పెళపెళ్ళాడే ఆజీన్సులో!

పి. టి. మూర్తి—సామర్లకోట యం. జి. ఆర్. 'మంచి' మగాడని పబ్లిక్ మీటింగ్లో తొడగొట్టి మరీ చెప్పిందట లత. నిజమేనా?

పబ్లిక్లోనే కాదు, పత్రికల్లోకూడా చెబుతోంది. అధికారంలోవున్న వారిలో అందాలూ మగతనాలూ 'మంచి' తనాలూ ఎన్నో కనిపిస్తాయి ఆడవాళ్ళకి!

మారుతీవారి చిత్రంలో కృష్ణతో నటిస్తాడట అక్కినేని! అప్పుడే మరిచిపోయాడా గొడవలు?

వాళ్ళకే గొడవలూ ఉండవు. వున్నాయనుకుని ఏదోపార్టీని భుజానవేసుకుని తిరిగి తిరిగి మనబుద్ధి పాడుచేసుకోవడం తప్ప'

సృష్టిలో ఆడదానికిమించిన నిషానిచ్చేది మరొకటి లేదన్నాడు ఓ కవిపుంగవుడు. మీ వాదంకూడా అదేకదూ?

అదేగాని, కాస్త ఎమెండ్మెంట్! అకల్మషమైన మాసాల పసిపాప బోసినవ్వు కనిపిస్తే అనంతలక్ష్మిని ఆనక రమ్మంటాను!

వ్యక్తులకూ కొన్ని సంస్థలకూ వేల్యూ యిచ్చి దెబ్బతింటున్నానంటున్నారు శోభన్బాబు. కామెంట్ ప్లీజ్?

నేను రాసిందికూడా అదేగదా గతసంచికలో? రాగా పోగా కాస్త డిజేర్డ్గా పోమాను!

ఎడిటర్స్ మెయిల్

ఎస్. ఆర్. అవధాని—రాజమండ్రి

బంగాలో వుంటే ముత్యాలపల్లకిలో జయసుధలా, చీరలోవుంటే మా యిద్దరి కథలో తడిసిన మంజులలా, ఏడుస్తున్నప్పుడు శారదలా వుంటుంది యిక్కడో పిల్ల, సినిమాల్లో చేరుతుందట. సహకరిస్తారా ?

మనం 'ఏడుస్తున్నప్పుడు' ఎలావుంటుందో అది చెప్పండి ముందు! ఒళ్ళు చాలమందికి వుంటుంది. వేడి కూడా జతపడ్డప్పుడే దేనికైనా రాణింపు! పైకి ఒంపులు తిరిగిన కండలు కనిపించినా పడుకున్నప్పుడు పొద్దున్నచేసి ఫ్రిజడైర్‌లో పెట్టిన పెసరట్లలావుంటాయి కొన్ని !

మెరకవీధి ఇసుకవీధి అంటారు మీరు తరచు. రెండింటికీ తేడా ఏమిటి ?

రిజర్వు చేసుకున్న ఫస్టుక్లాస్ లాటిది మొదటిది. రెండోది అన్ రిజర్వుడు థర్డుక్లాసు. రష్ ఎక్కువ. రకరకాల చెమట కంపు !

పదిమందితో పోయేవాళ్ళదగ్గర సుఖవ్యాధులుంటాయి అంటారు. మరి మీ సంగతేమిటి ?

సుఖం వ్యాధికి కారణం కాదు. వ్యాధి వున్నచోటికి సుఖానికిపోతోనే వస్తుంది యిబ్బంది. ఆరితేరిన పురుషులు ఆడవాళ్ళని వాసనచూసి చెప్పెయ్యగలరు ఆరోగ్యవతో అనారోగ్యవతో. ఓనాడు ఓచోటికి వెళ్ళాను. పైకం ముందుగానే పేజేశాను. పదినిమిషాలతర్వాత వెళ్ళొస్తాను అని లేవగానే ఆశ్చర్యపోయింది. 'వున్నాయా లేవా నిజం చెప్పు' అన్నాను నవ్వుతూ బుజ్జగిస్తూ. ఒప్పుకుంది వున్నాయని. యిచ్చిన డబ్బు తీసేసుకుంటాననుకుందో ఏమో జాలిగా సిగ్గుగా చూసింది. ఫరవాలేదు వైద్యం చేయించుకోమని చెప్పి చెక్కిలిమీదరెండిచ్చి చక్కావచ్చాను! అదీగాక మీరు చెప్పినయుగం పోయింది. ఇప్పుడవి అంతగాలేవు ఎక్కడా !

ఆడది చెడువృత్తిలోకి దిగడమన్నది కేవలం పొట్టకూటికి మాత్రమే అంటాను నేను. ఏకీభవిస్తారా ?

కొంతవరకూ. కాని యీ జనరేషన్లో ఫిఫ్టీ పెర్సెంటు మాత్రం అందుకు కాదు. నిత్యజీవితావసరాల్లాగే యిదో ఫాన్సీ అయిందిప్పుడు. భయాల్నీ కట్టుబాట్లనీ డామినేట్ చేస్తున్నాయి కోరికలు !

మీరు ఏసెంటు వాడతారు ?

దేవుడిచ్చిన సహజ సుగంధాన్ని నాశనం చేసుకోవాలా — అదేం ఖర్మ! నా కసహ్యం!



వయస్సు ఒంటరిగా వుంది. వరసైనవాడు రానేవచ్చాడు. ఏంచేసిపోతాడో అన్న భయం శాస్త్రసహజం. ఏదో చెయ్యాలన్న కాంక్షకూడా కడుసహజం. పక్వానికొచ్చిన పడుచులంగా కొత్తసిగ్గులు కులుకుతుంటే అక్కినేని మస్తిష్కంలో మరో భావమేదో కనబడుతోంది. కారణం 'చిలిపికృష్ణుడు'లో చూద్దాం !

సినిమా నటితో సుఖానికీ మామూలు స్త్రీతో సుఖానికి తేడా చెప్పగలరా? వినాలనివుంది?

సినిమా తారకు ఒక అంతస్తు వుంటుంది. కాగా ఏంచేసినా ఎంతగాచేసినా ఎంతచ్చి చేసినా ఆఅంతస్తును గౌరవిస్తూనే సాగుతుంది వ్యవహారం. కావలసినంత స్వేచ్ఛ తీసుకోలేడు సాధారణంగా మగవాడు. తీసుకోవద్దని ఆమె చెప్పదు.ఆమెకీ కావాలి క్రమంగా కావలసినంత సుఖం. మగవాడి సైకలాజికల్ ట్రీట్‌మెంటు కారణంగా ఎన్ని అనుభవాలున్నా తారల్లో హిస్టీరియా కంప్లైంట్లు వున్నవాళ్ళుకూడా లేకపోలేదు. సుఖంలో సంతృప్తి పూర్తిగా లభించనందున వచ్చే వ్యాధి అది. అందుకే కొందరు తారలు ఇండస్ట్రీలో మగాళ్ళని ఒదిలేసి ఏ బీచ్‌కో పోయి ఎవడో ఒక నిఖార్సైన కుర్రాణ్ణి కార్లో వేసుకునిపోవడంకూడా కద్దు. ఆకుర్రాడి కుండసు యీ పిచ్చి పిచ్చి మొగమాటాలు. చితగబొడుస్తాడు రఫ్ రఫ్‌గా. అంతే. మర్నాడు మరో కుర్రాడికోసం పరుగెడుతుంది బీచ్‌కి. ఈ కథలు కొత్తకావు మద్రాసులో. మామూలు ఆడదానితో మగవాడికి ఆ మొగమాటాలూ సైకలాజికల్ యిబ్బందులూ వుండవు. ఓపిక లేకపోతే ఒకటీ ఓపికవుంటేరెండూ కూడా భుజాన పారేసుకుని ఒద్దింక బాబోయ్ అనిపిస్తాడు హాయిగా స్వేచ్ఛగా మధ్యమధ్య కసురుతూ, ఎక్కడెక్కడో గిల్లుతూ, గోళ్ళుగోళ్ళు అవి ఆమె నలుగుతుంటే !

సయ్యద్ అబ్దుల్‌నబి—కరీమ్‌నగర్

కొందరు ప్రేమించి పెళ్ళిచేసుకోవడం మంచిదంటారు. కొందరు పెళ్ళాడిప్రేమించడం మంచిదంటారు. ఏదినిజం?

ఏదీనిజంకాదు. ప్రేమిస్తే ప్రేమించండిగాని పెళ్ళాడద్దు. వెధవది, అందరిదీ రొటీన్ లైఫే కావాలా! పురుషుళ్ళా బ్రతకండి మీరైనా!

పత్రికాముఖంగా ప్రజల ఆదరాభిమానాలే తమ వూపిరిగా మాట్లాడే ప్రఖ్యాతతారలు ప్రజలమధ్యకు వచ్చినప్పుడు వాళ్ళని పలకరించరుకూడా. ఎందుకు?

ఆదరాభిమానాలు కనబరచింది ఏ ప్రజలో సరిగ్గా తెలియక! ఆదరాభిమానాలు మరింతగా ప్రదర్శిస్తూ చుట్టూ కొంత మంది మూగి వుండడంవల్ల!

ఎల్. ఎన్. ఆర్.—నెల్లూరు

మా ప్రక్కవూళ్ళోని ఒక అమ్మాయీ నేనూ కలిసి ఆరోతరగతినుంచి పదోతరగతివరకూ చదువుకున్నాము. ఆఅమ్మాయి అంటేనాకెంతోయిష్టం. ఇప్పుడు ఆఅమ్మాయి ఫెయిల్ అయి వాళ్ళవూళ్ళో యింట్లో కూర్చుంది. నాచదువు సాగుతోంది. వాళ్ళవూరువెడితే పలకరిస్తుంది. ఆ అమ్మాయి ఫెయిలవడంతో మా ప్రేమలుకూడా ఫెయిలయినట్టేనా?

తప్పకుండా నట్టే. చితిలోకి చేరేంతవరకూ మరచిపోలేం ఆ చిన్నతనపు స్నేహాలగాధల్ని. వీలైతే వాళ్ళ పెద్దవాళ్ళతో మాట్లాడి మూడుముళ్ళు వేసెయ్యండి. లేదా మరచిపొండి. ఆ తర్వాత ఎవరెక్కడో! ఎంతో గాఢంగా పెనవేసుకున్న నా చిన్ననాటి ఒక అనురాగలత ఎక్కడుందో ఎంత మందిని కందోకూడా తెలియదిప్పుడు నాకు. మనం చూసేదీ అనుభవించిందీ అనుభవించేదీ ఆశించేదీ అంతా మిధ్య. అందుకే అన్నీ ఒదిలేద్దాం—అసల్లి తప్పు! అది ఒద్దనుకని వుండలేం కదామరి!

మోహన్‌కుమార్—విజయవాడ

దొంగలకుదొంగ మనుషులుచేసినదొంగలు దొంగలదోపిడీ యివేనా కృష్ణచిత్రాలు? పద్మాలయనుచూస్తే జాలేస్తున్నది. కళను గురించీ శాస్త్రపూర్వవైభవాన్ని గురించీ ఆలోచించుకోలేరా?

మనుషలకు 'వెరైటీ' మీద మోజెక్కువ. బొద్దుగా ముద్దుగా బలంగా సీపుగా అందంగా ఎదిగిన దానివెంటబడ్డ పురుషుడే, ఒకనాడు నక్కలా డొక్కలా ఎండి చివికిపోయిన శుద్ధ నవనాగరిక 'నాజూకు' దాన్ని కోరేసుకుంటాడు. ఇప్పుడు ప్రజల దేష్టి 'దొంగల' మీదపడింది. సాగనివ్వండి కొన్నాళ్ళీ సీజను!

ఓ రెండునెలల క్రితం 'ఫీల్డుపరిస్థితి ఏమీ బాగాలేదు. నేను సినిమా తియ్యను' అన్న నవశక్తి గంగాధరరావుగారు అర్జంటుగా ఎన్టీ ఆర్‌తో ఓ సినిమా ప్రకటించారు. చిత్రంగాలేదూ?

అడవిరాముడు యమగోల సక్సెస్‌లు 'మనకోపిక లేదింక' అని బొక్కబోర్లా

ఎడిటర్స్ మెయిల్

పడుకున్న మగవాళ్ళనందర్నీ తట్టిలేపి కూర్చోబెడుతున్నాయి. 'ఆశ' అన్నది ఒక్క గంగాధరరావుకే వుండకూడదనుకోవడం తప్పుకదూ!

మీకెందుకో నామీద కోపం వచ్చినట్టుంది. ఎన్నిప్రశ్నలు పంపినా జవాబివ్వడంలేదు?

రామ రామ! ఎంత అపవాదు? నాకు మగవాళ్ళమీద కోపమేమిటండీ ఖర్మ! మీమీదొట్టు—ఒక్క ప్రశ్నకూడా చేర్లేదు మీది!

తెలుగు ఫిలిం పరిశ్రమకు చెందినంతవరకూ మోస్టు పిటియబుల్ యాక్ట్రెస్ సావిత్రి అని నా అభిప్రాయం. కాని మీరు 'కాదు, కృష్ణకుమారి' అంటారేమో అని నా అభిప్రాయం. ఏమంటారు?

చక్కని కెరియర్ సర్వనాశనంచేశారన్న చింతేతప్ప జాలిపడవలసిందేదీ లేదు కృష్ణకుమారి విషయంలో. ఓ సొంత యిల్లుంది. అదిగాక దాదాపు మూడువేలు అద్దెవచ్చే మరోపెద్ద బంగళావుంది. కాస్తోకూస్తో పొలం పుట్రా వున్నాయి. సన్నటి చీరకట్టించి చక్కగా నిలబెట్టి ఏరోజుకారోజు ఆవురావురుమంటూ అందాలు జుర్రుకునే కమ్మగా ప్రేమించిన బుద్ధిమంతుడైన భర్తవున్నాడు. ఇప్పుడు సినిమాల్లో మనకంత 'అభిరుచి' కలిగించకపోయినా విశాలంగా ఎత్తుపల్లాలు కులుకుతూ మరింతగా ఎదిగిన ఒళ్ళుంది! ఆమెకేం లోటు!!

దర్శకులు వి. మధుసూదనరావుగారి చిత్రాల్లో కాంచన, రాఘవేంద్రరావుగారి చిత్రాల్లో జయసుధ కనిపించినంత అందంగా 'విశాలంగా' 'ఉదాత్తంగా' తక్కిన వారి చిత్రాల్లో కనిపించరెందువల్ల?

చాలామంది దర్శకులు కథ చెప్పేస్తారు తప్పితే ఏపాత్రకు ఏఅందం ఎంతగా తేవచ్చో ఆలోచించరు. మనలో కూడా చాలామంది అంతే! 'అవసరం' అర్జంటుగా కక్కేసుకుని చక్కాపోతారే తప్ప ఎకౌంట్లో చిట్టా వర్జాలు సరిగ్గా లెక్కేసుకుని వాటి హద్దులేమిటో తేల్చుకుంటూ తంటాలు పడరు!

సర్క్యులేషన్‌లో సడన్‌గా ఫాల్ వస్తే పత్రికలో క్వాలిటీ పెంచుకుందుకు ప్రయత్నిస్తారు మీరు. శోభన్‌బాబులో అలాటిదేమీ కనబడ్డం లేదు. ఇంకా ఏమిటీ గడుసు పిల్లోడులాటి కళాఖండాలు?

గడుసుపిల్లోడు హిట్టవకపోవడం అతడి తప్పా? అదే సూర్యనారాయణగారూ సత్యనారాయణగారూ తీసుంటే అదరగొట్టేదేమో!

వి. ఎల్. ఎన్. శర్మ—కొత్తగూడెం

తెలుగు సినిమాకీ హిందీసినిమాకీ తేడా?

మొదటిది సొంత పెళ్ళాం. రెండోది ఏపుగా ఎదిగిన పరస్త్రీ!

తెలుగు తారకీ హిందీతారకీ తేడా?

రెండూ పక్షిజాతే. అయినా మనది మరీ గబ్బిలం!

కృష్ణకుమారి మనస్తత్వానికీ షావుకారు జానకి మనస్తత్వానికీ తేడా? ఇద్దరూ అక్కచెల్లెళ్ళే గదా!


కృష్ణకుమారి మనస్తత్వం కొండదారి. కాలు జారిందా పాతాళమే నమ్మినవాడికి. జానకి బుద్ధి మొసాయిక్ ఫ్లోరింగ్‌లాటిది. ఈ చివర్నుంచి ఆ చివరిదాకా (జీవితంలో) నమ్మచ్చు. ఇష్టం లేకపోతే నిర్మొహమాటంగా చెబుతుంది వెళ్ళిరమ్మని వీధిగుమ్మం చూపించి!

భగవంతుడిమీద భక్తిభావం ఎక్కువమీకు. కాదంటారా?

కాదనను. కాని 'భజన' భావం కూడా జతపడ్డప్పుడే జోడెద్దుల బండిలా ఝాంమని నడుస్తుంది బ్రతుకు!

మీనాకుమారి—బాబోయ్—ఆదేమిటండీ అంత లావెక్కిపోయింది! అసలే పొట్టి కూడా! ఎలావుంటుంది అలాటి పిల్లతో శృంగారం?

చీమ దూరేసందుండదు మరీ అంతగా ఎదిగితే! ఓపాటి అర్భకుడైతే అర్థిస్తున్నట్టుగా అడగాలి 'దయచేసి ఆకాలు కొంచెం అటుపెడతారా, వంకరటింకరగా కాకుండా కాస్త విటారుగా వుంటారా' అని! మందులేనిదే







ముందుకు పోవడం మంచిది కాదలాటి చోట!

ఎల్. ఆర్. ఈశ్వరి పాటలు వింటుంటే 'కైపు' పుడుతుంది. మనిషి ఎలా వుంటుంది?

మనతారలందరికంటె సెక్సీగా వుంటుంది. యం. జి. ఆర్. సన్మాన సభలో మసక మసకచీకట్లో పాటపాడుతూ జర్కులూ వూపులూయిస్తూ చిందులుతొక్కుతుంటే, లక్షమంది జనం లేచినిలబడి తాళంవేస్తూ తాదాత్మ్యంగా గంతులేశారు రిధమ్‌ప్రకారం! కడుపుబ్బిపోయింది పెద్దపెద్ద పోలీసాఫీసర్లకే!

వి. రమేష్—కొత్తపల్లి

యమగోలలో జయప్రదతో రామారావు సరసం ఎలావుందిమీకు?

ఒక్కఎగురెగిరి చిన్నపుట్టమీదకి పెద్దపెద్దపులి దూకినట్టుగా! అంతంత సడన్ సడన్ దెబ్బలు ధబాధబామని తిన్నప్పుడే ఆడదన్నది అక్కణ్నుంచి మరిన్ని మరిన్ని 'చిత్రాల్ని' కోరుకుంటుంది! పైపైన రాసిపోయేవాణ్ని ఒళ్ళునొప్పులుగా వున్నప్పుడు అమృతాంజనం పట్టించుకుందుకు మాత్రమే పిల్చుకుంటుంది!

ఎ. వీరబ్రహ్మచారి—మిర్యాలగూడా

గడుసుపిల్లోడు చిత్రంలో జమున మంజుల దేవికలను పెట్టారు నిర్మాతలు. ఆముగ్గుర్లో మీకెవరు నచ్చారు? రేప్‌సీన్లు పెడితే ఎవరిమీద బాగా పండుతాయంటారు?

ఇదిబాగుందా అదిబాగుందా అని ఆలోచించ కూడదు ఆడదాని విషయంలో. ఒక్కొక్క సైజులూ పరిధులూ ఒక్కొక్కలా ఆకర్షిస్తాయి. లడ్డూ చిన్నదిగావుంటే బాగుంటుందా పెద్దదిగా వుంటే బాగుంటుందా అనిఆలోచించడం అవివేకం. నిండామునగడానికి చెరువైనా ఒకటే సముద్రమైనా ఒకటే. మరీసైజులు ఎక్కడెక్కువుంటాయో రేప్ అన్నది అక్కడే పండుతుంది బాగా. ఇంతకీనేను ఆచిత్రంచూడలేదు శోభన్‌బాబుదేకదా అన్న ధీమాతో!

ఒక ఇంట్లో ముగ్గురు యువతులున్నారు. ఒకామెకు కోరికలు తీరకుండానే వైధవ్యం ప్రాప్తించింది. రెండో ఆమె కొత్తగా పెళ్ళయి అత్తింటినుంచి వచ్చింది పుట్టింటికి. మూడో ఆమె కోరికలు కుతకుతలాడుతున్న కొత్తపిల్ల. ఆ పక్కింట్లో మీరువుంటే ఎలా వుండేది?

మనం మొదటిదాని జోలికిపోం! రెండోది దెబ్బలు తినితిని సొమ్మసిల్లి సొమ్మసిల్లి రెస్టుకోసం వచ్చుంటుంది గదా—అక్కడంతగా సుఖముండదు ప్రయత్నించినా. మూడోదే ప్రమాదం మనకీ దానికీకూడా! నిరోధ్‌లో సుఖముండదంతగా! అంతా సహజంగా సాగాలి—మనకి మాటరాకూడదు! అలాంటివి చెప్పండి!

ఎ. ఎన్. ఆర్. గర్విష్టి, ఎవర్నీ సరిగా పలకరించడు అన్న ప్రచారంవుంది. కాని మేము వెడితే మాతో చక్కగా మాట్లాడారు. స్టూడియో చూడ్డానికి పర్మిషన్ యిచ్చారు. 'చిలిపికృష్ణుడు' షూటింగు కూడా చూశాము. మరి ఆ ప్రచారానికి అర్థం?

ఆయన గర్వికాడు. సహజంగా సరదా పురుషుడు. ప్రచారాలకి అవకాశమిస్తూ వుంటాడు తనకు తానుగా. అంతే!

కాగడాశర్మగారిమీద మీ అభిప్రాయం చెబుతారా అని అడుగుదా మనుకున్నాను. కాని అడగలేక పోయాను. అడిగితే ఏమనుకుంటారో అనిపించింది. అడిగివుంటే ఏమనేవాడో చెప్పగలరా?

చాలామంచి కలం, కొత్తకొత్త పక్కదార్లు పడుతుంది అంటాడు. లేదా మీ అభిప్రాయమేమిటని మిమ్మల్ని అడిగి 'నాదీ అదే' అంటాడు చల్లగా వెన్నెల్లా ఓనవ్వునవ్వి. ఆయనకు నేనంటే అభిమానమే. వున్నస్పర్ధల్లా నా కలంమీదే!!

రంగయ్య-రమేష్—కొత్తపల్లి

నిజంచెప్పండి! మీరెప్పుడైనా ఆడవాళ్ళతో అబద్ధాలాడారా?

నిజం ఎప్పుడు చెప్పిచచ్చాను గనుక! నువ్వు ఓమాదిరి అందంగావుంటావు అంటే ఒప్పుకుంటుందా ఎవత్తయినా! నువ్వు కాస్తనలుపు అన్నాను పొరబాటున ఓరోజున ఓఅమ్మాయిని. ఛాలంజ్ చేసింది తనరంగు తెలుపని! ఎందు

(తరువాయి 13 వ పేజీలో)

ఎడిటర్స్ మెయిల్

మాచర్ల ఆనంద్—తెనాలి

అన్నయ్యా అని ఏఆడది పిల్చినా ఒప్పుకో నన్నారు లోగడ మీరు. ఎందువల్ల ?

రాను రాను ఫార్మాలిటీ పిలుపు అయిపోయిందది. లేని వరస కల్పించుకునే కంటె హాయిగా పేరు పెట్టి పిల్చుకోవడంలోనే థ్రిల్లుంటుంది!

కాగడాలో పరకాయ ప్రవేశంవల్ల ఏమిటి ఉపయోగం ?

ఇంటర్వ్యూ చేస్తే కొన్ని అంతరాంతరాల్లోని నిజాల్ని ఒప్పుకోరు మనుషులు. ఆయా వ్యక్తుల మనస్తత్వాన్ని నిజాలతోసహా వారి భాషతోనే బయటపారెయ్యడం ఆశీర్షిక లక్ష్యం!

ఆంధ్రలో జరిగిన తుఫాను భీభత్సానికి మీరెంత యిస్తున్నారు విరాళం?

తుఫాను పేరుతో ఏదెబ్బా తగలని ఏజంట్లు కూడా పైకం పంపడంలో పలువంకలకు పాల్పడుతున్నారు. కటకటలో పడింది చిన్న పత్రికల బండి!

ఏడుపు సన్నివేశాల్లో కళ్ళు మూసుకుంటాడు నాగేశ్వరావు. అది సహజమా మగవాడికి ?

ఒక్కొక్కళ్ళు ఒక్కొక్కలా ఏడుస్తారు. దానికో చట్టబద్ధమైన పద్ధతి లేదు!

ఎ. వి. వరహాలరావు—కందికుప్ప

కొంతమంది పిల్లలు తండ్రుల్ని నాన్నగారూ అని పిలుస్తారు. పిల్లలు తమను అలా పిలవాలని తల్లిదండ్రుల నమ్మకం. మీ అభిప్రాయం ?

బిడ్డ తండ్రిని నాన్నగారూ అని పిలవడం,అన్న తమ్ముణ్ణి తమ్ములుంగారూ అని పిలవడం వింటుంటే అసలు వీళ్ళు తండ్రీ బిడ్డలేనా అన్నా తమ్ముళ్ళేనా అనిపిస్తుంది నాకు!

కొడుకు తండ్రిని నాన్నగారూ అని పిలవడం యిష్టం లేకపోతే, పెళ్ళాం భర్తని ఏమండీ అని ఎందుకు పిలవాలి ?

ఆ పిలుపు వినబడనిచోట అక్కతోటో అమ్మతోటో కాపురం చేస్తున్నట్టుగా వుంటుంది బ్రతుకు. ఆడది యిచ్చే గౌరవం మగవాడికి అతడి బాధ్యతల్ని గుర్తుచేస్తూ వుంటుంది. బలాన్ని రెచ్చగొడుతూ వుంటుంది!

అన్యోన్యంగానే వుంటారు కొందరు దంపతులు. కాని ఒకరి మనస్తత్వానికీ మరొకరి మనస్తత్వానికీ పొంతన కుదరదు. ఇద్దరివాదంలోనూ సత్యం వుంటుంది. కాని భిన్నధృవాలు. అలాంటి దంపతులకు మీరిచ్చే సలహా!

భిన్నత్వంలోనే ఏకత్వానికి ఎక్కువ అవకాశం వుంటుంది. ఎదురు పార్టీకి



కాళ్ళమీద దుప్పటీ ఖచ్చితంగా అబద్ధం చెబుతోందిక్కడ. ముఖంతీరు చూస్తుంటే దుప్పటీకక్కడ కించిత్తు కూడా పని లేదన్నది తేల్తుంది. తీపి తలపులకూ బలిసిన ఎత్తులకూ నిగనిగలుచిందే పెదవులకూ రావలసిన వాడొచ్చి కొత్త మందుకూడా జోడిస్తే దున్నబోయే దుక్కికి కుంభవృష్టి జోడైనట్టుంటుంది సంగతి! 'సూర్యచంద్రులు'లో ప్రవీణ!

కూడా కొన్ని యిదమిద్ధమైన లక్ష్యాలూ లక్షణాలూ ఆదర్శాలూ వున్నాయనుకున్నప్పుడే మన జీవితానికి సంతృప్తి వుంటుంది. మనభావాలే తన భావాలుగా బ్రతికే కాపురం ఎప్పుడూ ఒకేచీర కట్టుకున్నట్టుగా వుంటుంది!

ప్రేమవేరు కామంవేరు కావంటారు మీరు. యీ వాదంతో నేను ఒప్పుకోను. ప్రేమలో శాశ్వతత్వం గల అనురాగముంటుంది. కామం తాత్కాలిక సుఖానికి చెందింది. ఏమంటారిప్పుడు?

నా భావానికి అది మీ ఇంటర్ ప్రిటేషన్! ఆకర్షణ ప్రధానమైనదనీ, అది కావాలన్న కోరిక పుట్టడం కామం అనీ, అది తీరాక కలకాలం నిలుపుకోవాలన్న భావం పెరిగితే అదిప్రేమ అనీ చెప్పాను నేను. కావాలన్న కోరిక కామం. అది ఆకర్షణంలోంచే గదా పుట్టుకొస్తుంది ?!

పెద్దిరెడ్డి గణేష్‌బాబు—హైదరాబాద్

ఒకఆదివారం హేపీగా అగ్రనటుల స్టూడియోలకు వెళ్ళాం. రామారావు నిండుగా నవ్వి నమస్కారంచేసి కూర్చోమంటే, అక్కినేని 'నేనూ మీలాటి మనిషినే' అని విసుక్కున్నారు. కారణం ఏమిటంటారు?

ముందుగా ఎవరికి చేశారు నమస్కారం మీరు!?

ప్రేమపిపాసి—సూర్యాపేట

పక్వానికొచ్చిన దోరకాయలు దొంగచూపులు చూస్తున్నాయి. చూస్తున్నాయిగదాఅని పక్కదొడ్లోకిదూరి దొంగతనం చెయ్యడం బాగుండదేమో అనిపిస్తోంది, ఎడ్వైజ్ ప్లీజ్ ?

అందరూమీలాటి పెద్దమనుషులుండరు. ఒక్కరుగా మిగిలిపోతారు మీరు!

ఒక కులాంగన ఎలాచూసినా ఏమీఅనదు. అలాఅని ఎంకరేజ్‌మెంటూ యివ్వదు. అర్ధరాత్రి గోడదూకి తలుపుతట్టడం ప్రమాదం అంటారా ?

అర్ధరాత్రి గోడదూకడం అనేకవిధాల ప్రమాదకరం. పగలు తేలనిది రాత్రెప్పుడూ తేలదు!

తుఫాను భాధితులకు కృష్ణ సొంతడబ్బు పదివేలు విరాళం ప్రకటించి మరోసారి డేరింగ్ హీరో అనిపించుకున్నాడు. అగ్రనటులు జోలె పటుకుని ఎప్పుడు బయలుదేరతారట!

సొంతపనులూ కాల్‌షీట్లూ చక్కదిద్దుకున్నాక తీరిగ్గా!

ఎం. విశ్వనాథ్—గద్వాల

నేను ఒక అమ్మాయిని ప్రేమించాను. కాని ఆ అమ్మాయి నన్ను తమ్ముడూ అంటుంది. ఏం చెయ్యను ?

తూర్పుగా తిరిగి దండం పెట్టండి!

వరహాల బండు—హైదరాబాద్

పొట్టివాడికి పుట్టెడు బుద్ధులు. ఇది మీ విషయంలో ఋజూ అయింది. ఏమంటారు ?

పైకొచ్చిన హీరోల్లా నేనూ వేసుకుంటున్నాను రెండించిలు మందంగల చెప్పులు. చాలామందికంటె పొడుగిప్పుడు!

ఇటీవల 'ఫిలిం వరల్డ్'లో ఒక నాట్యతార "యీ యిండస్ట్రీలో సిస్టర్‌గా భావించేవాళ్ళెవరూ లేరు. అందరూ అంతే" అంది. కామెంట్ ప్లీజ్!

నిజాయితీకి మారుపేరామెది! ఎవరామె?!

ఇటీవల హైదరాబాద్ 'హిందీ మహా విద్యాలయ' కాలేజీలో 'దేవదాసు మళ్ళీ పుట్టాడు' షూటింగ్ జరిగింది. వాణిశ్రీ నాగేశ్వరావు మరికొంతమంది ఆడపిల్లలూ పాల్గొన్నారు. అరమరికలు లేకుండా ఆడా మగా అంతా రాసుకునిరాసుకుని పూసుకుని పూసుకుని వ్యవహరించారు. సిగ్గంతగా కనబడలేదు ఎవరిలోనూ. ఆడతనం చచ్చినట్టుంది చాలామందిలో....?

సినిమాల్లో ఆడదానికికూడా గొంగళీ పురుగులాగే కొన్ని దశలుంటాయి. మీరన్నది ఫైనల్ దశ. సంతోషించక చిరాకు పడతారేమిటి ?!

మగవాడు ఆడదానికి రాత్రిపూట మల్లెపూలే తెస్తాడుగాని మరో పువ్వులుతేడు సాధారణంగా. కారణం ఏమిటి ?

వాంఛను పెంచి, వ్యవహారాన్ని మరి కొంతసేపు పొడిగించగల శక్తివుంది మల్లెపువ్వుల్లోనూ మందులోనూ!!

మీరు ఎటువంటి స్త్రీని కోరుకుంటారు? ఎలావుంటే జారుకుంటారు ?

సిగ్గు సిగ్గుగా సగంసగంగా క్రమంగా లొంగేదాన్ని కోరుకుంటాను. తలుపు వేసేలోపల తనకుతానుగా మొత్తం విప్పి అవతల విసిరేసి రారమ్మని వెల్లగిత్తలా పడుకుందంటే ఆ వీధికి మరిపోను!

శోభన్‌బాబుతో ప్రేమబంధం తీసి నష్టపోయిన నిర్మాతలు రామారావుతో అడవి రాముడు తీసి లాభంగడించారు. శోభన్‌తో యీతరంమనిషి తీసి నష్టపోయిన నిర్మాతలు రామారావుతో యమగోల తీసి లాభాలు గడిస్తున్నారు. శోభన్‌బాబుకు మీసలహా?

నష్టపోయిన నిర్మాతల్ని ఒదలొద్దని! రామారావుదగ్గరకు పోనివ్వద్దని!

నమస్కారం భానుమతిగారూ!

నమస్కారం! బాగున్నారా! కూర్చోండి!

బాగున్నాం!

ఏమిటి సంగతులు?

ఏమున్నాయి! మరీ బోరుగావుంది మంచి మంచి వార్తల్లేక!

నాదగ్గరేందొరుకుతాయని వచ్చారు? నేను చేపలకూర వండను. గోంగూర పచ్చడంటే నాకెంతో యిష్టమన్నది జనాని కిష్టమని నేనొప్పుకోను. రాసుకోండి అలాటివి ఓలక్ష నాలుగుపోట్లకూ పోయి. వార్తలదేముంది? అవే దొరుకుతాయి!

అవి నాకక్కర్లేదు!

ఏంకావాలి మరి అంతకంటె? నాదగ్గరేందొరుకుతుందని వచ్చారు?

అమ్మమ్మా! దొరికితే మీ దగ్గరే దొరకాలి! మీరు మహానటి!

మహానటినే! ఎవరు కాదంటారది? ఎన్ని గుండెలుండాలి!

అదీ మాటంటే! ఆంధ్రదేశం ఆరాధించే తమ్మని గొంతు మీది?

అదిమాత్రం ఎవరుకాదంటారు బుద్దుండే! లక్షమంది రావచ్చు, లక్షమంది పోవచ్చు, భానుమతి కంఠంలాంటి కంఠం మరిరాదు, రాబోదు!

అదీ మాట! మరోసంగతి.... గట్టున్న ఆడతనం మీది. బ్రహ్మాండమైన టేలంటూ విపరీతమైన పొగరూ జతపడ్డ ఆడది యీ భారతదేశంలో లేదు!

నా ఆడతనాన్ని అభినందించండి. నా టేలంటును మెచ్చుకోండి. మరేదైనా అనండి. సంతోషంగా ఒప్పుకుంటాను పొగుడుతున్నారు గనుక .... పొగడ్త అంటే ఇష్టంలేనివాళ్ళెవరు వచ్చారు గనుక యీ రోజుల్లో....కాని చివర్ని అన్నారే పొగరు అని, అదికాస్త ఉపసంహరించుకోండి. నాకున్న మంచితనం—మంచితనంలో నాకున్న మంచి పేరూ—మరెవరికున్నాయి యీయింట్లో. మంచితనానికి పొగరు అని పేరుపెడితే పరమ అసహ్యంనాకు....

నేనన్న పొగరు మీరర్థం తీసుకున్న పొగరు కాదు! వ్యక్తిత్వానికీ కీర్తికాంతులకూ అప్రతిమానమైన ప్రతిభకూ కాస్త పొగరుంటేనే అందం. ఆపొగరుమీకుంది. ఆపొగరు లేకపోతే గాలితీసేసిన బెలూనైపోతారు మీరు! పొగరంటే యితర్లని తక్కువగా చూస్తారని కాదు. మీఅంతస్తు గురించి మీకు బాగాతెలుసని!

అలా చెప్పండి. తప్పకుండా ఒప్పుకుంటాను. ఆ పొగర్లేకపోతే అందమేముంటుంది గనుక మనలాటి మనుషులకు? మీకు లేదా మీ స్థాయిలో మీకు కాస్త పొగరు!

నిజమే! కాని....

ఇంకా కాని ఏమిటి....కానీ లేదూ



వయస్సు పెరుగుతున్నా వాంఛలు రగిల్చేవెడల్పులు నీరసిల్లినంతవరకూ ఆకర్షణలు తులుకుతూనే వుంటారు ఆడవాళ్ళు. అనుభవాల పెరుగుదలతోబాటు మనుషుల ఆక్రమించుకుంటాయి నలిగిన ప్రాంతాల్ని. 'ఆడది' అనే పదానికి నిర్వచనంగా నిలబడిందింతవరకూ కె. ఆర్. విజయ. భాస్కర చిత్రవారి 'మేలుకొలుపు'లో!

పరకాయ ప్రవేశం

ప్రజలు! ప్రజలు! ఎవరా ప్రజలు? అంతానాన్సెన్స్! నేనేకావాలంటేనిల్చుంటారు నిర్మాతలునాముందు నేనుబరువు నాపాత్రలుబరువు నాచిత్రాలుబరువు

యాగాసిలేదు. భానుమతికి వ్యక్తిత్వముంది. అంతస్తుంది. టేలంటుంది. తెలివుంది. మీరన్నవన్నీ వున్నాయి. మీరన్న పొగరుకూడా వుంటేనే అందం గనుక అదీ వుంది....

ఒకటి మీరు కొత్తగా కలుపుకున్నారు. అది నేననలేదు!

ఏమిటది?

తెలివి! అదికాస్త తక్కువ మీకు!

ఇంతకాలానికో కాగడాశర్మగారు కనబడ్డారు ముఖంమీద నాకు తెలివిలేదనే వారు. నయం! బుద్ధిలేదనలేదు!

ఆ మాట వాడకూడదుగా?

ఏం? మీ నోటికి అడ్డేముంది? అందులో మళ్ళీకాస్త లౌక్యందేనికి? ఇంతకీ ఏమిటి లేదట నాకుబుద్ధి?

బుద్ధికాదు, తెలివి!

అవ్వపేరే ముసలమ్మ! ఏదో ఒకటి! చెప్పండి ఎందులో తెలివితక్కువగా వ్యవహరించానో....!

మీరు పూర్వంలా తరచుగా తెలుగుతెర మీద కనబడ్డంలేదు. ప్రజలకు మిమ్మల్ని చూడాలని వుంటుంది. మీరా అవకాశమివ్వరు. అదే తెలివితక్కువ అంటాన్నేను!

బాగుంది వరస! ప్రజలకు నేను కావాలనుకుంటే నిర్మాతలు నా గుమ్మం ముందు నించుంటారు! ఏరీ! ఒక్కడూ నించోవడంలేదే!

కాని మీరు వాళ్ళని కూర్చోనివ్వడంలేదు. తరిమేస్తున్నారు! లేకపోతే మరీ రెండు లక్షలడుగుతారా వచ్చిన వాళ్ళని?

అడిగితే అడిగుండచ్చు తప్పేముంది? భానుమతంతదాన్ని పట్టుకుని నీరేటెంత అని అడిగేవాడొచ్చినప్పుడు ఎంతని చెప్పాలట భానుమతి! నిన్నో మొన్నో వచ్చి హీరోలకి క్రిందమీదా పడి రొమేన్సు పేరుతో వీపూ పిర్రలూ వాచిపోయేలా దబదబా బాదించేసుకుంటున్న కొత్త నక్కలకే యిస్తున్నారే యాభైలూ యెనభైలూ! భానుమతి దగ్గరకొచ్చేప్పటికి రేటెంత క్వశ్చనొచ్చిందా వీళ్ళకి!

అదీ నిజమే అనుకోండి....

భానుమతెప్పుడూ నిజమే చెబుతుంది. ఇంక 'అనుకోండి' అని నసగడం దేనికి?

కాని ప్రజలు మీరు తెరమీద కనబడ్డం లేదని బాధపడుతున్నారు!

ఎవరండీ ఆప్రజలు? అంతా నాన్సెన్సు. వాళ్ళకి కావాలనుకుంటే వచ్చి చూసెళ్ళమనండి, గేటుదగ్గర్నుంచుంటాను. వాళ్ళెవరో తెరమీద నన్ను చూడాలనుకుంటున్నారని వీళ్ళడిగే పావలాకీ అర్థరూపాయికీ పని చెయ్యమంటారా?

ఏదైనా కాస్త బలమైన బరువైన పాత్ర వచ్చినప్పుడు కాస్త మీరుకూడా దిగిరావాలా లేదా?

అదిఅడిగేవాళ్ళ మాటతీరు విధానంమీద ఆధారపడి వుంటుంది. నీరేటెంత? అంటే! నాకు రేటు కడతారా వీళ్ళు? నారేటెంతంటే బాగుంటుందో మీరు చెప్పండి శర్మగారూ!

అదిమీవల్ల ఆపాత్రకొచ్చే వెయిట్‌ను బట్టి వుంటుంది. అదిమీరుకూడా ఆలోచించుకోవాలిగా!

వెయిటూ బలమూ బరువూఅంటున్నారు. నాకేం తక్కువ. భానుమతికున్న వెయిటెవరికుంది? బరువెవరికుంది? బలమెవరికుంది?

నేననేది వ్యక్తిగత తూకంగురించి కాదు. అదైతే ఆవెయిటూ బరువూ బలమూ కాస్త తగ్గించుకోవాలిమీరు.... నేననేది ఒకపాత్రకు మీకీర్తీ ప్రఖ్యాతీ సమకూర్చగల బలాన్ని గురించీ బరువుగురించీ!

అది నిర్మాత ఆలోచించుకోవాలి. నావల్ల పాత్రకు ఒకబలమూ బరువూ ఏర్పడతాయనుకుంటే నాకివ్వదగింది నాకివ్వాలిగదా?

ఇవ్వాలి! కాని వాళ్ళకోబడ్జట్ అనేది వుంటుందిగా?

నాబడ్జట్ ప్రకారం నాకూ నాయింటికీ ఎంతకావాలో అదికూడా వాళ్ళే ఆలోచించుకోవాలిగదా!

బాగుంది మీ వరస! ప్రస్తుతం వున్న మార్కెట్‌ను బట్టి వ్యవహరించాలిమీరు? ఇంట్లో కూర్చుంటే ఏమొచ్చింది ఏవో నాలుగు పిక్చర్లలో కనిపిస్తూ వుండాలేగాని!

అలాటి దూలానంద మేదీ లేదు మనకి! కాని ఒక్కటి. పాత్రమంచిదొస్తే నటిస్తాను. నన్ను గౌరవిస్తే గౌరవిస్తాను. ఇంతకంటె యివ్వలేను మీరేకావాలి యీ పాత్రకు, అంటే నెత్తిని పెట్టుకుంటాను. అలా చెప్పండి ఆ ప్రచారం చేసేవాళ్ళకి. కాని నీరేటెంత అంటే మాత్రం భానుమతి జవాబు మరోవిధంగా వుంటుంది!

ఓకే! అదీ మాటంటే! తర్వాత మరో.... చెప్పండి!

(తరువాయి 10 వ పేజీలో)

ఎడిటోరియల్

ఆదే నవంబరు 18 వ తేదీ.

క్రిందటి రోజునుంచీ రేడియో హెచ్చరిస్తూనే వుంది రేపు పగలూ రాత్రీ ప్రచండ వాయువులు వీస్తాయనీ విపరీత విశృంఖల విన్యాసాలతో తుపాన్ విజృంభి స్తుందనీ.

17వ తేదీ రాత్రి తెల్లవార్లూ కుంభవృష్టి. ఉదయానికి ప్రారంభమయాయి ప్రచండ వాయువులు. మధ్యాహ్నానికి ఆరంభమైంది అనుమానం 'మద్రాసు ఏమౌతుంద'ని. పోలీసుదళాలూ లారీలూ బర్రుబర్రున తిరిగేస్తున్నాయి నగరాన్నీ సాగర తీరాన్నీ చుట్టేస్తూ. మోకాళ్ళదాకా బూట్లు బిగించి ఆపైన రైన్‌కోట్లు ధరించి వున్నచోట వుండ కుండా ఎంతస్పీడులో వెడుతున్నారో తెలియకుండా మోటారుసైకిళ్ళమీద ఎగిరి పోతున్నారు సార్జంట్లు. ఒంటిగంట దాటేప్పటికి 'ఉవ్వెత్తుగా పొంగే సముద్ర' మింకా అక్కడేవుందా నగరనగరాన్ని మింగిందా అన్న అనుమానం ఏర్పడింది పలువురికి. మూసేసిన స్కూళ్ళూ కాలేజీలూ ఆలయాలూ చర్చిలూ ఎక్కడ చోటు దొరికితే అక్కడికల్లా తరలించబడ్డారు తీరప్రాంతాల్లోని ప్రజలు. కాగా 'రేడియో' చేస్తున్న హెచ్చరికల్నిబట్టి 'పోతే ఏకొద్దిమందో పోరు, మొత్తం నగరానికే వస్తుంది ముప్పు' అన్న అభిప్రాయం ధృవపడింది సర్వత్రా.

ఒంటి గంటకు ఒక అర్జంటు పనిమీద కాగడా కార్యాలయానికి వచ్చారు రామ విజేతా సోదరులు. కాగడా శర్మకి ఆశపుట్టింది డ్రైవర్ని పిల్చి "కారుంది. సముద్ర తీరానికి పోయొద్దాం' అన్నాడు. "ఇప్పుడా?"—ఆశ్చర్యంగా ప్రశ్నించారు సోదరులు! "భీభత్సరస ప్రధానమైన దృశ్యం చూస్తే యిప్పుడే చూడాలి. జీవితంలో మరి చూస్తామో లేదో" అన్నాడు శర్మ. అందరికీ హుషారు పుట్టింది.

సముద్ర తీరానికి చేరాం.

అది మామూలుగా రోజూ చూసే సముద్రం కాదు. ఒక ప్రళయం. ఒక విలయం. యుగాంతపు సమయాన్ని వూహల్లో చిత్రించుకోవడంతప్పితే కళ్ళెదురుగా చూస్తాం అనుకోలేదు ఆమహోగ్ర భయానక విశ్వరూపాన్ని. పదిపదిహేను మైళ్ళలో పర్వతాల్లాలేచి పైపైన పడుతున్న కెరటాలనుంచి రేగే తుంపర ఆకాశోన్నతంగా లేచి ఎక్కడెక్కడో అంతర్ధానమౌతోంది. ఒక్కక్షణంలో తేడావచ్చి ఒక్క ఉదుటున మరింత పెద్ద వాయువొకటి మీదపడితే తీరంలో నించున్న వాళ్ళంతా మరి కనిపించరు కంటికి. ఆరాత్రి రానున్న మరింత విలయానికి యిది 'నాంది మాత్రమే' అని హెచ్చరిస్తోంది రేడియో. ఇదే ఇంత భయానకంగా వుంటే 'రాత్రి ఎలా వుంటుంది?' అన్న ప్రశ్న గట్టిగనే ఏర్పడింది. పదిమైళ్ళ దూరంనుంచి ప్రళయంకరంగా పైపైకి వస్తున్న కెరటం ఒకేఒక్కటి తీరానికి చేరేప్పటికి చితికిపోకుండావుంటే ఒక్కకెరటంచాలు నగరానికి రెండొందల అడుగుల ఎత్తున పోవడానికి! రాత్రిఎలాగడుస్తుందో, మద్రాసు బ్రతుకుతుందా? ఇదే తపన సర్వత్రా.

హిమ పర్వతాల్లా ప్రచండ ప్రభంజనాలతో పైపైకిలేస్తున్న కల్లోలసాగరాన్ని చూస్తూ అన్నాడు కాగడా శర్మ — మద్రాసు బ్రతికి బట్టకడితే తప్పకుండా యీదెబ్బ ఆంధ్రదేశం భరించాల్సి వుంటుంది అని.

మద్రాసుకు 250 మైళ్ళ దూరంలోవున్న వాయుగుండాన్ని ఆఫీసుకుచేరాక మేప్‌లో లెక్కలుకట్టి చూసుకున్నాం మిత్రులం. పశ్చిమోత్తరంగా ప్రయాణంచేస్తున్న వాయు గుండం స్కేలుప్రకారంచూస్తే ఖచ్చితంగా కృష్ణా గుంటూరు జిల్లాలకు ముప్పుగా ముందడుగువేస్తోంది, పైగా భౌగోళికంగా ఆప్రాంతంనుంచే భూమాత ఒంపుతిరిగింది. వాయుగుండపు జలప్రళయానికి ఆఒంపు ఒకహద్దుగా నిలబడితే 'ఒంపు' గట్టిదా, యీ సాగర విన్యాసం గొప్పదా అన్న సందేహం రాకపోదు. సామాన్యుడికి అందుబాటులో కనిపించే యీలెక్కలూ కొలతలూ, 48 గంటలముందునుంచీ హెచ్చరికలు వింటున్న ఆంధ్ర ప్రభువులకు ఎందుకు ఆదుర్దా పుట్టించలేదో దురూహ్యం. తీవ్రాతి తీవ్రమైన హెచ్చరికలతో భయభీభత్సాలతో కోట్లాదిప్రజాహృదయాలుకల్లోలమై పోతుండగా ముఖ్య మంత్రి వెంగళరావుగారు రాజకీయ చదరంగ మాడుకుంటున్నారు హాయిగా ఢిల్లీలో! ఆయన ఆంధ్రదేశానికి చేరుకునేప్పటికి జరగవలసిందేదో జరగనే జరిగింది. ఇంగ్లీషు పత్రికల్లో రాని 'బడబాగ్ని' కధనాలు తెలుగుపత్రికలు తెగచెప్పాయి తర్వాత. ప్రకృతి పరవళ్ళుతొక్కుతూ ప్రచండభీభత్సంగా విజృంభిస్తే ఎదురుకుందుకు ఎవరికీ శక్తిచాల దన్నది అందరూ అంగీకరిస్తారు. కాని కాస్సేపటికో కూస్సేపటికో కాలాంతకల్లోలపు వాతబడిపోనున్న తీరప్రజల్ని తరలించడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నమేమిటన్నది ప్రశ్నగా మిగిలిపోకతప్పదు. ఈవిషయంలో ప్రతిక్షణమూ క్షణక్షణమూ జాగరూకతతో వ్యవహరించిన మద్రాసుప్రభుత్వాన్ని ప్రత్యేకించి అభినందించవలసి వస్తోందంటే సిగ్గు పడాలి ఆంధ్రప్రభుత్వమూ దాని అధికారశాఖలూకూడా. కాని అవి మనపాలకుల్లో కడు తక్కువ! ఆంధ్రప్రభుత్వం తనప్రజలపట్ల తనబాధ్యతను సక్రమంగా నిర్వర్తించివుంటే ముమ్మాటికీ చెప్పొచ్చు, యింత జనక్షయం జరిగివుండదని!


పోగా మూడోవంతు దివిసీమ జనాభా చెబుతూనే వుంది నేడు, ఎన్నోతుఫానులు చూశామనీ మరెన్నో కుంభవర్షాలూ పెనుగాలులూ ప్రతియేటా చూస్తూనే వున్నామనీ! కాగా ప్రతిసంవత్సరమూ వారికి యింత కాకపోయినా ప్రచండంగా విజృంభించే ప్రకృతినుంచి ఎంతోకొంత ఘోరనష్టం కలుగుతూనే వుంది. అందుకు కారణం పైన వివరించబడింది, భౌగోళికంగా ఆ ప్రాంతం ఒంపుతిరిగి ప్రకృతి భీభత్సాన్ని ఎదిరించే స్థానంలో నిలబడిందని. ఇన్నిసంవత్సరాలుగా ఎంతో కొంత ప్రకృతికి చెందిన తీవ్రమైన తాకిడికి అలవడిపోయిన ఆ 'కీలకస్థానాన్ని' కాపాడడానికి ప్రభుత్వం చేసిన కృషి ఏమిటన్నది యిప్పటిప్రధానమైన ప్రశ్న! జరిగింది జరిగిపోయింది. దాదాపు యాభై వేలమంది అంతరించినట్టుగా తప్పకుండా నమ్మొచ్చు, వింటున్న వార్తల ఉధృతాన్ని బట్టి. ఇందుకు ఎవరి ప్రమత్తతకారణం ఎవరి నిర్లక్ష్యవైఖరికారణం అన్నప్రశ్నలు కావింక ప్రస్తుతం కావలసింది. లేక ఆ పార్టీకి బాధ్యతలు లేవని యీపార్టీ, యీ పార్టీకి ప్రజాసంక్షేమవాంఛ తక్కువని ఆపార్టీ పరస్పరం కత్తులుదూసుకుంటే అది కేవలం 'రాజకీయం' 'ఓట్లవల' అవుతాయేగాని మరొక ప్రయోజనాన్ని సమకూర్చవు. సంజీవరెడ్డిగారూ బ్రహ్మానందరెడ్డిగారూ జగ్‌జీవన్‌రామూ రాకముందు ఇందిరమ్మ పరుగెత్తుకొచ్చివుంటే కాస్త మరింతగా లభించి వుండేది సానుభూతి! ప్రజల్ని మభ్య పెట్టడానికి ఉపకరించే రాజకీయం ఒకటి నేడు విశృంఖలంగా సాగుతోంది గనుక, గాలివాటంలో ప్రజలు పోకుండా రానున్నఎన్నికల్ని మరోఆర్నెల్లు వాయిదా వెయ్య గలిగితే మంచిది. గాలివాటాన్ని ఎవరు స్వంతపార్టీకి వినియోగించు కుందామనుకున్నా అంతకన్న 'క్రిమినల్స్' మరొకరు వుండరు. ఈ లోగా సర్వనాశనానికి గురైన ప్రాంతాల ప్రజల మనుగడ కాస్త ముందుకు సాగడానికి సమయంకూడా లభిస్తుంది.

ఎన్నో దేశాలూ స్వదేశీయులూ అనేకనేకవ్యవస్థలూ తుఫాన్‌పీడితుల సముద్ధరణ లక్ష్యంగా పందలాది కోట్లరూపాయల మొత్తాన్ని సహాయంగా అందిస్తున్నాయి. ప్రతి ఒక్కరూపాయి తాడితుడికీ పీడితుడికీ చేరాలి. ఈసమయంలో జేబులు నింపుకుందుకూ ఆస్తులు సంపాదించుకుందుకూ ఎవరైనా తలపడితే ఆమహాపాపం వాళ్ళకి పదిజన్మలదాకా చుట్టుముట్టి సర్వనాశనం చేస్తుందని గమనించాలి! అటువంటి అవినీతిపరుడెక్కడైనా పట్టుబడితే ఏశిక్షవిధించాలో నేడే నిర్ణయించాలి ప్రభుత్వాలు ప్రజలూ.

ప్రకృతి విశృంఖల ప్రళయ విన్యాసాల్లో అసువులుకోల్పోయిన వారికి ఆత్మ శాంతినీ, జీవచ్ఛవాల్లా కన్నీటి గాధలతో బ్రతికివున్న జనానీకానికి ఓదార్పునూ, ప్రసా దించమని భగవానునికి మా వినతి!



కాస్ట్యూమ్ డిపార్టుమెంటువాళ్ళు సృష్టికి ప్రతిసృష్టి చేసే మేధావులు. ఏ విగ్రహానికి ఏది ఎక్కడ ఎంతగా అవసరమో అంతా ఏర్పాటు చేసేస్తారు. కాని అప్పుడప్పుడు కాస్త పెద్దో చిన్నో చేసేసి పప్పులో కాలెయ్యడం కూడా కద్దు. 'మేలుకొలుపు'లో జయప్రదకు చెందిన యీ ఎస్సెట్సు పెర్‌ఫెక్టుగా ఆమెవే అని నమ్మమంటారు మన్ని. కాని కాస్తసందేహం కలిగితే అది మన తప్పుకాదని ఒప్పుకోరు!



ఇప్పుడతడికి అక్కర్లేనిదేదో అర్జంటుగా ఆమెకు కావాలి. మాటలవల్ల మనసు మార్చలేననుకున్నప్పుడే మగువ మరో అడుగు ముందుకు వెళ్ళి అలా 'ఎర' చూపిస్తుంది మగాడికి. అప్పటికీ అతడిలో 'కదలిక' స్థంభిస్తే ఏదో పెద్దకథే వుండి వుంటుందా బుర్రలో. సత్యనారాయణకూ విజయనిర్మలకూ చెందిన ఆకథేమిటో 'సూర్యచంద్రులు'లో చూద్దాం!

కొత్త సంగతులు

ఈ సంచికలో మరో పేజీలో ప్రచురించబడింది హీరోకృష్ణ తుఫాన్ బాధితులనిధికి పదివేలు విరాళం యిచ్చినట్టుగా. ఆపేజీలోనే కామెంటు చేశాం ప్రతి నటీ నటుడూ తమ సంపాదనలో ఒకసంవత్సరంపాటు పదిపెర్సంటు యీనిధికి యివ్వకూడదా అని. ఆ వాక్యాలు అచ్చయేసరికే కృష్ణ నిర్ణయం తీసేసుకున్నాడు తన సంపాదనలో పది పెర్సంటు యిచ్చెయ్యడానికి. ఇది ఎవరో సూచించిన మీదట తీసుకున్న నిర్ణయం కాదు. సందర్భోచితంగా ప్రవర్తించడం ముందడుగు వెయ్యడం అతని లక్షణం. తక్కిన వాళ్ళుకూడా యీ పంథా ఎందుకు అనుసరించరు?

* * *

తెలుగు సినీ ఆర్టిస్టుల అసోసియేషన్ ట్రస్టునుంచి ఆ వ్యవస్థ ఛైర్మన్ శ్రీ జగ్గయ్య ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుగారికి యాభై వేల రూపాయల డ్రాఫ్టు సమర్పించారు. నేటి జాతీయ కల్లోలంలో తనకున్న పరిధిలో ట్రస్టు చక్కగా సహకరించింది. ప్రజానటుడు జగ్గయ్య సత్వర నిర్ణయం తీసుకుని వ్యవహరించడం అభినందనీయం!

* * *

నవంబరు 29 న హైదరాబాద్‌లో కొంతమంది నటీనటులు తుఫాను బాధితుల నిధిని సాధించడానికి గొప్ప వూరేగింపుగా తిరిగారట. బొంబాయి కళాకారులు కూడా నేడో రేపో బొంబాయి పురవీధుల్లో వూరేగుతారట, లేదా ఏ క్రికెట్ మేచో ఏర్పాటుచేసి వసూలు చేస్తారట!

* * *

హీరో కృష్ణంరాజు ఉజ్వలంగా నడుస్తున్న తన 'అమరదీపం' చిత్రం తాలూకు మూడురోజుల వసూళ్ళను తుఫాను బాధితులకు సమర్పిస్తున్నారు. అటూ యిటూగా ఓ లక్షరూపాయలు వసూలౌతుందని కొందరి అంచనా. ఒకరోజు వసూళ్ళయిస్తే గొప్ప నిజానికి. మూడు రోజుల వసూళ్ళను త్యాగం చెయ్యగలిగిన యీ హీరో అభినందనీయుడు!

* * *

కృష్ణంరాజు ఏర్పాటుచేసిన పత్రికలవారి సమావేశంలో జర్నలిష్టు జి. వి. రామారావు ఒకసూచన చేశారు. దెబ్బతిన్న ప్రాంతాలకేవెళ్ళి కొందరు నటీనటులు వూరేగింపులూ ప్రదర్శనలూ జరిపి డబ్బు వసూలు చేద్దామనుకునేకంటె తుఫాన్ దెబ్బ తగలని ఏ కర్ణాటక రాష్ట్రానికోపోయి తెలుగు తమిళ కేరళ కర్నాటక భాషలకు చెందిన ఆర్టిస్టులందరూ ఒక ప్రదర్శన యిచ్చి విశేషంగా వసూళ్ళు సాధించవచ్చునుగదా అన్నది ఆసూచన. కన్నడదేశంలో అఖండమైన పలుకుబడిగల హీరో రాజ్‌కుమార్ అండదండలు తీసుకుని బెంగుళూరులో యిలాటిది ఒకటి ఏర్పాటుచేస్తే బాగానే వుంటుందని అన్నారు కృష్ణంరాజుకూడా. 'ఇందుకు ప్రయత్నిస్తాను' అన్నారు ఒకనిర్ణయంగా! పేరంతా రాజ్ కుమార్‌కే దక్కిపోతుంది అనుకున్న ఆర్టిస్టులు రాబోరు అన్నారు ఒకరిద్దరు జర్నలిష్టులు. నవ్వుకుంది సభ.

* * *

సౌత్-ఇండియన్ ఫిలింఛాంబరూ, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, గిల్డు, ఆంధ్రా ఫిలిం ఛాంబర్, డిస్ట్రిబ్యూటర్ల కూటమి, ఎగ్జిబిటర్స్ వ్యవస్థలు కూడా తుఫాన్ బాధితుల నిధికి ముందడుగు వేస్తున్నాయి. కొంతమంది నిర్మాతలు తమ తమ చిత్రాల తాలూకు ఒకరోజు వసూళ్ళను సమర్పిస్తున్నారు. అడవి రాముడు నిర్మాతలు అయిదువేలు యిచ్చారు!

* * *

తీవ్రమైన తుఫాను కారణంగా కొంతమంది నటీనటులకు చెందిన ఆ ప్రాంతాల్లోని కొంపలూ పొలాలూ పంటలూ విపరీతంగా దెబ్బతిన్నాయి. కొంతమంది నటులకుచెందిన, యాభై వేలనుంచి లక్షరూపాయలవరకూ వస్తుగల పంట గంగపాలైంది. "వస్తూ వుంటాయి అలాటివి". వేలాదిప్రజలు ప్రాణాలేపోగాలేనిది పోయిన యాభై వేలరూపాయల పంటగురించి ఆలోచించుకుంటామా!" అన్నాడు హీరోకృష్ణ!

స్పెషల్ న్యూస్

ప్రముఖనటులు X Y Z లు అర్జంటు సమావేశాన్ని ఏర్పాటుచేసుకున్నారు. తుఫాన్ బాధితులకు సహకరించడానికి గాను 'ప్రజాసంక్షేమ సదస్సు' ను ఏర్పరచుకున్నారు. A B C లు కూడా సదస్సులో సభ్యులు. మొన్నసాయంత్రం జరిగిన 'సదస్సు' చర్చను పాఠకులకోసం యిక్కడ పొందుపరుస్తున్నాను.

ప్రజా సంక్షేమంకోసం 'ప్రజాసంక్షేమ సదస్సు'ను ఏర్పరచుకున్నాం. కాని మనలో కొందరు సదస్సుతో నిమిత్తం లేకుండా సదస్సును సంప్రదించకుండా ఎవరికి తోచిన సంక్షేమ విరాళాలు వాళ్ళు యిచ్చేస్తున్నారు. ఇది మన ప్రతిష్ఠకు తీరని ముప్పని నా అభిప్రాయం అన్నాడు X కొత్త కనుబొమలు చిట్లిస్తూ.

మనంకూడా యివ్వగలం ఎవరికి వాళ్ళం, ముందుగా వ్యక్తిగతంగా యిచ్చెయ్యాలంటే. కాని మనకంటె ముందుగా వాళ్ళుయిచ్చేసి పేరు తెచ్చుకుంటున్నారు, మనల్ని ప్రజల దృష్టిలో చిన్నచూపు ఏర్పడేలా చేస్తూ—Y చాలా బాధపడ్డాడు.

ముందుగా ఎవరిచ్చేస్తున్నారన్నది కాదిక్కడ ప్రశ్న. అసలు ఎవరికివారెందుకివ్వాలన్నది ప్రశ్న. మనం గాజులు తొడిగించుకుని కూర్చున్నామా? మనదగ్గర డబ్బులేదా ముందుగా యివ్వడానికి? ఇది సహించరానినేరం. 'సదస్సు'నూ అందులోని తక్కిన సభ్యుల్ని ప్రజల దృష్టిలో అవమానంపాలు చెయ్యడానికి పన్నిన కుట్ర—శృతికలిపాడు Z.

వాళ్ళెవరో వ్యక్తిగతంగా ముందు యిచ్చేశారని మనం బాధపడ్డం దేనికి! మనంకూడా ఎవరికితోచింది వాళ్ళు యిచ్చేస్తే పోదూ?

మనం యివ్వడం యివ్వకపోవడం గురించి కాదిప్పుడు సమస్య. వాళ్ళిచ్చేస్తున్నారన్న మాత్రమే. వరుమన్ని వెనక్కితోసి ముందుకెళ్ళి యిచ్చెయ్యడానికి?—మూలిగాడు Z.

ఆవిధంగా వాళ్ళు మనమొరేల్‌ని దెబ్బ తీశారు. అదినిజమే. కాగా మన 'మొరేల్' ని వాళ్ళకంటె పెంచుకోవాలంటె వాళ్ళకంటె అధికంగా యిద్దాం మనం, మరింత పబ్లిసిటీ చేసుకుంటూ!— నసిగాడు X.

ఆదితర్వాత సంగతి. అసలు మన సంకల్పం మనం సొంతం మన జేబుల్లోది యిద్దాం అనికాదుగా?—స్పష్టం చేశాడు X.

ఇప్పుడు మన ప్రతిష్టమీద దెబ్బతీస్తున్నారు వాళ్ళు పనిగట్టుకుని. కాగా మనం ధైర్యంచేసి 'సొంతం' అన్నది మరింగాయిచ్చెయ్యడమే మంచిది—ఫైనల్ నిర్ణయంగా వచ్చింది Y నుంచి వాయిస్!

మనం మనంగా యివ్వడం అన్నది ఎప్పుడూ సమస్య కాదు మనకు. సాధారణంగా ఎప్పుడూ చెయ్యలేము మనం ఆపని. మనం యిస్తున్నట్టుగా 'మంది' దగ్గర కలక్టుచేసి యిస్తేనే బాగుంటుంది—X.

మన జేబుల్లోంచి మనం యిలా యిచ్చుకుంటూ పోతే ఎక్కడ తేల్తాం? మన సొంతం మనం యివ్వడం అన్న ప్రశ్న రాకూడదు — అంతవరకూ కలిగించుకోని B ఖచ్చితంగా చెప్పాడు.

ఇప్పుడు మనకు రెండు సమస్యలున్నాయి. ఒకటి ఎంతో కొంత మనం యివ్వవలసి వున్నామన్నది. రెండోది ముందుగా వ్యక్తిగతంగా దూకేసి మన ప్రతిష్టను దెబ్బతీస్తున్న వాళ్ళకి ఏవిధంగా గుణపాఠం చెప్పాలన్నది— స్పష్టంచేశాడు సమస్యల్ని X.

ఎవళ్ళనీ మనం ఏమీ చెయ్యలేమన్నది ఎప్పుడో తేలిపోయింది. వాళ్ళే మనల్ని ఏడిపిస్తున్నారు ఏదో రూపంగా అడుగడుగునా. కాగా రెండో సమస్యను సమస్యగా తీసుకోవద్దు మనం— Y.

అప్పుడు మనం మన సొంతమన్నది ఏదీ యివ్వడంలేదు. ఇది ఫైనల్. ఈసమస్య కూడా పెటిలయింది — X.

ఎవరేమనుకున్నా బాధలేదు. మన కలవాపైన ఉద్యమాలు వుండనే వున్నాయి. ఎప్పుడు బయలుదేరదాం తేల్చండి ప్రజల మధ్యకు?— C అడిగాడు.

ఎప్పుడైనా బయలుదేరదాం. ఇప్పుడింక మనకు సమస్యల్లేవు. 'సదస్సు' ఉధృతంగా ఉరకాలి పీడితుల సముద్ధరణ కోసం ప్రజల మధ్యకు. మన ఊరేగింపులూ అట్టహాసాలూ కలక్షన్లూ అందుకు చెందిన పబ్లిసిటీ— సొంతం యిచ్చినవాళ్ళు సాధించుకున్న ప్రతిష్టను డామినేట్ చెయ్యాలి. అదొక్కటే యిప్పుడు మన లక్ష్యం—X.

లోపల్లోపల కొత్త ప్రతిష్ట దెబ్బ తిందన్న బాధవున్నా అంతకంటె చెయ్యగలిగింది లేదు గనుక 'సదస్సు' ముగించారు సమావేశమైన సభ్యులు.

(From our missing correspondent)



హుషారుగా వున్నప్పుడైతే పైటజార్చి పెదవి అంతగా కొరగ్గల అవకాశమివ్వడు మగవాడు. ఆడదాని అందాలూ ఫెళఫెళలూ సీరియస్‌గావున్న మగాడి మస్తిష్కాన్ని మళ్ళించలేవు. సరిగదా తెంపరిగానూ జాణగానూ కన్నింగ్‌గానూ మాత్రమే కనిపిస్తుంది. విశాలమైన ప్రభ ఎత్తులూ రారమ్మంటున్న పువ్వులూ రామారావు దగ్గర ఏ భంగపాటుకు గురౌతాయో 'మేలుకొలుపు'లో చూద్దాం!



కళమీద గల కృషికీ నాట్యశాస్త్రంలో నైపుణ్యానికీ పరవశ్యతాక్కీ పడుచుదనానికీ మాటతీరులోనిమంచితనానికీ కళలూరే కళాహృదయానికీ కాస్త కన్నింగ్‌నెస్ కూడా జతపడితే కళ్యాణికి దీటైన కూడిపూడి నర్తకి మరొకరుండేవారు కారు తెలుగు జాతికి. మంచితనంతోనూ కేవలం మాటతీరుతోనూ పట్టుదలతోనూయీమెకుపోతోంది తన అనంత కళాసాగరాన్ని జీవితాన్నీ కూడా. '67 లో యం. జి. ఆర్. గోల్డుమెడల్ వేశారు. '74 లో 'నృత్య కళ్యాణి' పేరిట శిక్షణశాలను ప్రారంభించింది. నృత్యనాటికి 'శ్రీకృష్ణసత్య' సుమారు వంద ప్రోగ్రాములు యిచ్చింది. అన్నమాచారి కీర్తనలకు వెలుగు చూపించింది. చంద్రకళ కాంచన బేబీడాలి ప్రభలను సమీకరించుకుని 'పారిజాతం' ప్రదర్శించింది సత్యసాయిబాబా సన్నిధిని. ఇటీవల జింఖానా క్లబ్‌లో ప్రదర్శించిన 'పారిజాతం'లోని ఒక సన్నివేశమిది. 'కళాపోషణకు కంకణం'కట్టుకున్న ఆంధ్ర ప్రభుత్వమూ తత్సంబంధీకులూ యీమె సాగిస్తున్న నిరంతరకృషికి ఏవిధంగా సహకరిస్తున్నారన్నది హృదయమున్న వాళ్ళడిగే ప్రశ్న!

మిర్చి మసాలా

45 రోజులు పనిలేదు

అడవిరాముడు యమగోల అఖండ విజయాలు రామారావును అరున్నరకి పెంచాయి. తాను మూడూ మూడున్నరలోనే ఉండాలా అన్న ఆలోచన తప్పకుండా వస్తుంది అక్కినేనికి. వచ్చి మాత్రం ప్రయోజనం ఏముందిగనుక? నటీనటుల రేట్లన్నవి వారు నటించిన చిత్రాల విజయాల్నిబట్టి వుంటాయన్నది ఆయనకు తెలియనిదికాదు. తనచిత్రాలు హిట్స్ కానంత మాత్రాన ఆర్థికస్థితిలో ఆయన ముమ్మాటికీ వెనకబడలేదు. రామారావుతో సమానంగానే గడిస్తున్నారు. స్టూడియో ఎంతలేదన్నా సుమారు పదిహేనులక్షలు లాభం తెచ్చి వుంటుంది గతసంవత్సరం. గోలపెడుతున్నారు కొంతమంది నిర్మాతలు, మరీ చిత్రానికి స్టూడియోఖర్చు మూడు నాలుగు లక్షలై పోతోందని. అయినా పోక తప్పదు. సబ్సిడీ ఒకటుందిగా 'ఎర'గా. తారల్ని హైదరాబాదుకు పట్టుకుపోయి షూటింగు జరుపుకుంటే నిర్విరామంగా ఏకధాటిగా చేసుకోవచ్చుపని. మద్రాసులో అది సాగదు. ఒక చిత్రం మీదనే వుండదు నటీనటుల కాన్‌సెన్‌ట్రేషను.

ఇది ఇలా వుండగా ప్రస్తుతం 45 రోజులపాటు పనిలేదు అక్కినేనికి. యీ 45 రోజుల్నీ ఉపకరించుకుందుకూ ఆయన్ను వినియోగించుకుందుకూ ఆయన నిర్మాతలెవరూ ముందుకురాలేదు!

బాతాఖానీ

అక్కినేని భవిష్యత్తు: ఒక పరిశీలన

అక్కినేని నటజీవితం తొలినుంచీ రకరకాల తుఫాన్లతోనే గడచిపోయింది. తొలి దశాబ్దంలో మనిషి పీల అన్నారు. గుంట కళ్ళన్నారు. మాట పీల అన్నారు. మనిషి మెతక అన్నారు. మీదు మిక్కిలి మగతనం లేదన్నారు. ఇందుకు పత్రికలు కొంత బాధ్యతా, ఆడతారలు కొంత బాధ్యతా వహించక తప్పదు. తను అన్నిటా సర్వ సమర్థుణ్ణని ఋజూచేసుకుందుకే సరిపోయింది ఆదశాబ్దం. పౌరాణికాల్లోంచి జానపదాల్లోకి టర్న్ అయిన రోజుల్లో సాంఘికాలకు నప్పడన్నారు. సంసారం చిత్రంతో ఆ అపవాదు తొలగించుకున్నారు. బ్రతుకు తెరువు సాంఘికాల హీరోగా బాగా నిలబెట్టింది. బిడ్డలతోసహా ఫొటోలు తీయించుకుని పత్రికలకిచ్చి అంతకు ముందు జరిగిందంతా 'దుష్ప్రచారం' అని నిరూపించుకున్నారు. ఇది దాదాపు తొలి దశాబ్దం. ఈ దశాబ్దంలో పొలిటికల్ థింకింగ్ వున్నా పొలిటిక్స్ అంతగాలేవు.

ఆతర్వాత జీవితం ఎన్. టి. ఆర్ తో సంఘర్షణతోనే గడచిపోయింది. అభిమానుల్నీ అభిమాన సంఘాల్నీ పెంచుకున్నారు. పేడముద్దల దగ్గర్నుంచి పూలమాలలదాకా వేయించుకున్నారు సరిసమానంగా. ఒకర్ని ఒకరు గెలవలేకపోయారు. ఒకర్ని ఒకరు ఏమీ సాధించలేకపోయారు. అట్టహాసాలతోనూ ఆలోచనలతోనూ నీరసిల్లిపోయారు పైగా.

ఈదశ గడచిన తర్వాత కొత్త హీరోలనూ వారి గమనవేగాన్నీ సాహస చర్యల్నీ ఎదిరించవలసి వచ్చినప్పుడు యిద్దరూ ఏకమయారు. యిద్దరూ వ్యాపార విషయాల్లో ఎడ్జస్టుమెంట్సు చేసుకున్నారు. ఇద్దరూ కలిసి నటించడం ప్రారంభించారు. ఈ ఇద్దరూ కలిసి నటించడంలో రామారావుది పైచెయ్యిగా మారింది. తను నటించినచిత్రాలు దాదాపు పరాజయాలకూ, రామారావుతో నటించే చిత్రాలో అపఖ్యాతికీ (తను బాగా నటించినా) మాత్రమే నోచుకున్నాయి. కారణం చిత్రం దెబ్బ తినడం మాత్రమే. ఇద్దరూ ఏ ఉద్దేశంతో కలిశారో ఆ ఉద్దేశం నెరవేరలేదు.

ఈ దశ తర్వాత మరోదశ ప్రారంభమైందిప్పుడు. ఒక ప్రముఖ నిర్మాత అక్కినేనితో కృష్ణను జత చెయ్యడానికి (చిత్రంలో) ప్రయత్నిస్తున్నారు. అందుకాయన అభ్యంతరంలేదు. కృష్ణ కధ విన్నాక పాత్ర తనకు నచ్చితే ఒప్పుకుంటానంటున్నాడు. కాని జూలైదాకా కాల్‌షీట్లు లేవు!

అక్కినేనిలో యీమార్పెందుకు వచ్చిందన్నది ఆలోచిస్తే ఆయన పొలిటికల్ థింకింగ్‌లో ఎక్కడో పెద్ద కన్‌ఫ్యూజన్ ఏర్పడిందనుకోక తప్పదు. ఇలా రోజుకో కన్‌ఫ్యూజన్, నెలకో కన్‌ఫ్యూజన్ ధోరణిలో పోతుంటే ఎక్కడ తేలతాడు చివరికి అక్కినేని!

పూర్వంలా తన చిత్రాలో తను మాత్రమే హీరోగా నిలబడగలిగితే, మరొకరికి ఛాన్సివ్వకుండా ముందడుగు వెయ్యగలిగితే మరికొంతకాలం ఆయన వ్యక్తిత్వం అస్తిత్వం నటజీవితం కొనసాగుతాయి. తన విజయాల నాశించి మరొకర్ని అండగా తీసుకుందుకు యత్నిస్తున్నంత కాలమూ ఆయనకు 'దిగజారుడు' తప్పదు నానాటికీ. రామారావు నటించిన కారణంగా 'దేవుడుచేసిన మనుషులు' చిత్రం కృష్ణకు మహోన్నతమైన అంతస్తును యిచ్చింది. ఇది కృష్ణ కూడా కాదనడు. కాని ఆ చిత్రం ప్రత్యేకించి రామారావుకు ఒక అంతస్తును ప్రసాదించలేదు. ఆయనకున్న అంతస్తు అంతకుముందే వుంది. ఆతర్వాత కృష్ణ సీతారామరాజుతీసి తన అంతస్తునూ వ్యక్తిత్వాన్నీ నిరూపించుకున్నాడు. 'రామారావు కారణంగా' సక్సెస్‌ను సాధించుకున్నాడన్న అపోహను తొలగించుకున్నాడు. ఇప్పుడు నాగేశ్వర్రావు అటు రామారావునో యిటుకృష్ణనో సమఉజ్జీగా స్వీకరించి పరుగెత్తడానికి పాల్పడితే అందులో అంతస్తును నిలుపుకునే అవకాశంకన్నా అస్తిత్వాన్ని కోల్పోయే పరిణామాలే దాదాపు ఎదురౌతాయి. తస్మాత్ జాగ్రత్త! *

(6 వ పేజీ తరువాయి)

మీరు కాస్త బరువు తగ్గాలి!

ప్రయత్నిస్తాను!

కాస్త చిక్కాలి....

ఎవరికి....?

నాకే....!

ఏంధైర్యం మీకు?

అంటే నాఅర్థం సన్నబడాలని!

ప్రయత్నిస్తాను! సన్నబడితే ఏమిట్ట లాభం?

అందంగా వుంటారు. కొరుక్కుతినాలనిపిస్తారు!

మొదలెట్టారూ మీ పాతపాట! మీకే చెల్లుతుంది భానుమతి దగ్గర యిలా మాట్లాడ్డానికి.... ఇంకొకరైతేనా?!

తెలుసు! తెలుసు!....వస్తాను....! *

ఉత్తరాలు

రామారావుగారి పొరబాటులేదు: జరిగింది యిది

విజ్ఞతగల పత్రికా సంపాదకులు
శ్రీ కాగడా శర్మగారికి,

మా సంస్థ మీకు నమస్కరిస్తూ వ్రాయునది.

గతసంచికలో మీరు. యన్. టి. ఆర్.గారిపై చేసిన వ్యంగ్య పూరిత విమర్శ చాలా బాధ కలిగించింది. ఎవరినైనా విమర్శించేహక్కు పత్రికా సంపాదకులకున్నది. అంతమాత్రాన ఉచితానుచిత విచక్షణ లేకుండా, ఎవరినైనా గేలిచేసే నైతికహక్కు మీకు లేదని మీకుతెలియనదికాదు. ఆసంచికలో మీరు "అడవిరాముడు" 200 వ రోజు ఉత్సవానికి అభిమానులు హాజరైన వుదంతాన్ని వుదహరిస్తూ రామారావుగారు ఆంధ్రానుండి తన అభిమానులను స్వంతఖర్చుతో పిలిపించుకున్నారు అని వ్రాశారు. ఇది చాలా పక్షపాత బుద్ధితోనూ ఆయనకున్న ఫాలోయింగ్, చూసి ఓర్వలేక సహించలేక చేసిన విమర్శగానూ భావించవలసి వస్తున్నది. రామారావుగారి వ్యక్తిత్వం తెలిసిన యెవరూ యీలాటి విమర్శకు దిగజారరు. అలా అభిమానులను పిలిపించుకుని చప్పట్లు కొట్టించుకోవాల్సిన ఖర్మ రామారావుగారికిలేదు. యీ విషయంమీకు తెలియదంటే మాకు ఆశ్చర్యంగావుంది. ఆయన ఎక్కడవున్నా, ఆయన పిలవగానే రెక్కలుకట్టుకుని ఆయనవద్దకు చేరే అభిమానకోటి ఆయనకున్నది. యింతటి అభిమానము పాపులారిటీ వున్ననటుడు తనగొప్పతనం చాటుకోవడం కొరకు అభిమానులను స్వంత ఖర్చులతో పిలిపించుకోవడమా? యిది విజ్ఞతగల బాధ్యతాయుతమైన మీలాటి టి పత్రికా సంపాదకులు చేయవలసిన వ్యాఖ్యగాదు. "అడవిరాముడు" 200 రోజుల వుత్సవానికి (ఆంధ్రలోని అభిమాన సంఘాలవారు) రావడంలోని ఆంతర్యం వివరిస్తాము.

అడవిరాముడు 70 రోజులు విజయవంతంగా నడుస్తున్నప్పుడు మేము నిర్మాతలకు వ్రాశాం, శతదినోత్సవ సభ యెప్పుడు జరిపేదీ తెలుపవలసినదిగానూ, శతదినోత్సవ సభల్లో పాల్గొనే నిమిత్తం మాకుకూడా ఆహ్వాన పత్రాలు పంపవలసిందిగానూ. ఆ ఉత్తరానికి వారు సమాధానంగా శతదినోత్సవ కార్యక్రమం యెక్కడైనదీ, నిర్ణయించలేదనీ ఆసభకు మమ్ములను ఆహ్వానించే విషయం పరిశీలిస్తామనీ తెలిపారు.

తరువాత జవాబులోవారు, మరొక విషయం తెలియజేశారు. ఆంధ్రాలోని అన్ని అభిమాన సంఘాలవారు విశేషంగా అభిమానిస్తూ ఆహ్వానపత్రాలకై వ్రాస్తున్నారనీ అందరినీ పిలవడం సాధ్యం కాకపోవచ్చుననీ కనుక రజతోత్సవ సంరంభమునకు తప్పనిసరిగా ఆహ్వానిస్తామనీ యీశతదినోత్సవ సభమాత్రం విజయవాడలో యేర్పాటు చేశామనీ తెలియజేశారు. ఆదేవిషయాన్ని పత్రికా ప్రకటనలో 1-8-77 న తెలియజేశారు. తరువాత యేవో కారణాంతరాలవల్ల రజతోత్సవ కార్యక్రమం నిర్వహించలేకపోవడం, తదుపరి 200 రోజుల వుత్సవాన్ని జరుప నిర్ణయించడం జరిగింది. తరువాత యీ మధ్యనే బహుశా నవంబరు 5న మాకు ఆహ్వానపత్రాలు పంపారు. ఆపత్రంలో అభిమాన సంఘాలనుండి ఒక్కొక్క ప్రతినిధి చొప్పున మద్రాసులోని వారి కార్యాలయమునకు రావలసిందిగా తెలిపారు. మేము అలాగే వెళ్ళడం జరిగింది.

అంతేతప్ప యిందులో మీరు ఆరోపించినట్లు రామారావుగారి ప్రత్యక్ష పరోక్ష ప్రమేయం యేమాత్రం లేదు. కనుక అదీ జరిగిన సంగతి. యిక రామారావుగారి ప్రసంగం—సందర్భోచితంగానే యున్నదికాని, యెవరినీ కించపరిచేదిగా లేదని గమనించాలి.

కనుక యికముందు కూడా, నిజానిజాలు తీసుకోకుండా, ఉచితానుచిత విచక్షణ లేకుండా, యెవరినీ వ్యంగ్యంగా విమర్శించవద్దనీ, హేళన చేయవద్దనీ కోరుతున్నాం. అలా ఒక మహానటుడిని కించపరిచినంత మాత్రాన మీ పత్రిక సర్క్యులేషన్ యేమాత్రం పెరగదు. కనుక యీ విధంగా మనవి చేస్తున్నాం. విజ్ఞులైన మీరు యీ ఉత్తరాన్ని కాగడాలో ప్రచురించి సమాధానమిస్తారని ఆశిస్తున్నాము.

బి. హనుమంతరావు, ప్రెసిడెంట్:
నటరత్న ఎన్. టి. ఆర్. ఫ్రెండ్స్
యూనియన్, తెనాలి.

(మీ లేఖ చదివాను. "రామారావుగారు అభిమానులను సొంత ఖర్చుతో పిలిపించుకున్నారు" అని ఖచ్చితంగా నేను వ్రాయలేదు. నలుగుర్లో ఏర్పడ్డ 'అపోహ'లను మాత్రమే వివరించాను—ఎడిటర్

సభలు సమావేశాలు

(అన్నపూర్ణా అధినేత శ్రీ దుక్కిపాటి మధుసూదనరావుగారి కూతురూ అల్లుడూ కొడుకూ కోడలూ అమెరికాలో వుంటున్నారు. శ్రీ మధుసూదన రావుగారు యిటీవల ఆదేశం పర్యటించి వచ్చారు. దాదాపు పది పది హేను 'సిటీ'లూ అక్కడి మంచిచెడ్డలూ చూశారు. మద్రాసు ప్రెస్ కాన్ఫరెన్సులో ఆయన చెప్పిన కొన్ని వింతలూ విశేషాలూ యిక్కడ పొందుపరుస్తున్నాము.

—ఎడిటర్)



తను ప్రముఖ తార. తనవ్యక్తి 'మొదలు మంత్రి'. సంతోషం సంతృప్తి సగం బలం ఆడదానికి. ఆబలం పొట్టమీద ప్రభావాన్ని చూపించినప్పుడే వస్తుంది కొత్త యిబ్బంది. ముందు, పొట్ట పెరిగినకొద్దీ 'వెనకలు' చిన్నబుచ్చుకుంటాయి మాకెందు కన్నట్టు! ప్రతాప్ ఆర్ట్సు వారి 'సూర్య చంద్రులు'లో చూడచ్చు యీ లతను!

రోడ్లమీద కాగితంముక్కలూ సిగరెట్ పీకలూ వగైరా పారెయ్యడానికి వీలులేదు. అది శిక్షార్హమైన నేరం. ఏకార్లో ఎవరుపో తూ ఏదిరోడ్డుమీదకు విసరేసినా రహదార్లకు ...ైన అధికార్లు అందుకు చెందిన రాడార్ల ద్వారా పసిగట్టేస్తారు. మరుక్షణంలో ఎదు రుగా ఓపోలీసుకారు వచ్చి పట్టేసుకుం టుంది నేరస్తుల్ని.

* * *

రోడ్లు మొసాయిక్ ఫ్లోరింగ్‌లా తళ తళలాడుతూ నున్నగా వుంటాయి. ఒక్కొ క్కరోడ్డుమీద వాహనాలుపోవడానికి ఆరేసి ఛానల్స్‌వుంటాయి. అటునుంచివచ్చే వాహ నాలకు మరో ఆరేసి ఛానల్స్‌వుంటాయి. ఏకారుస్పీడు దానిది. ఒకకారుకీ మరోకారుకీ సంబంధం వుండదు. వందలాదిమైళ్ళు విమానంలోపోతున్నట్టు హాయిగా సుఖం గా ప్రయాణం చెయ్యవచ్చు.

* * *

భారతదేశంలో దొరికే కాయగూరలన్నీ దొరుకుతాయి, పొట్లకాయ ములక్కాయ మినహా. ప్రతియింటికీ మినిమం ఒకటెలి విజన్ వుంటుంది. మూడునాలుగు టెలి విజన్లుకూడా వుంటాయి కొన్నిపెద్ద బంగ ళాల్లో. కాంపౌండులో రాలిన కాయల్ని అక్కడ వదిలెయ్యకూడదు. ఏరి భద్రపర చుకోవాలి. లేదా అందుకోసం ప్రత్యేకంగా ఏర్పాటుచెయ్యబడ్డ డస్టుబిన్స్‌లో పోసి రా వాలి. కాంపౌండ్ సర్వదా పరిశుభ్రంగా వుండాలి. లేకపోతే శిక్షార్హమైన నేరం. '...డ్డి నాయిష్టం' అంటే ఒప్పుకోదు ప్రభుత్వం!

* * *

ప్రతి యింటికీ యిదమిద్ధమైన కొంత కాంపౌండ్ వుంటుంది. కాని మనదేశంలో వలె సరిహద్దు గోడలుండవు. ప్రతియింటి యజమానీ కాంపౌండ్‌లో గార్డెన్స్ పెం చాలి. అలా చక్కగా పెంచకపోతే శిక్షార్హ మైన నేరం. ఇంటివాళ్ళు వూరికి వెడితే పొరుగింటివాళ్ళు ప్రతిరోజూ చక్కగా సంరక్షిస్తూ వుండాలి యీగార్డెన్సును. అలా జరక్కపోతే శిక్ష పొరుగింటి వాళ్ళకి పడుతుంది.

* * *

పతి యింటికీ ఒక ఎలక్ట్రిక్ స్విచ్ వుంటుంది యింటిలోపల. ఇంటి యజ మానులు ఇల్లొదిలి ఏపొరుగూరికో పోయి నప్పుడు ఆ స్విచ్ ఆన్‌చేసి పోవాలి. ఎవ రైనా దొంగతనానికి వచ్చి ఏగోడ టచ్ చేసినా ఏ తలుపు ముట్టుకున్నా ఛర్రున ఆ స్విచ్ ఆ ఏరియాకు చెందిన పోలీస్ స్టేష నుకు ఇన్‌ఫర్‌మేషన్ యిచ్చేస్తుంది వీధి పేరూ యింటినెంబరుతో సహా. కాగా పెద్ద ఎత్తున జరిగే బ్రహ్మాండమైన దోపి డీలకు అవకాశముండవచ్చునేమో తప్ప మామూలు దొంగతనాలకు అవకాశంలేదు.

* * *

సాధారణంగా ఒక కాస్ట్లీ కారు లేని ఇల్లుండదు. ఒకవూరునుంచి మరోవూరు పోయి అవసరమైతే కారు అక్కడ ఓ కంపెనీ దగ్గర వదిలేసి పోవచ్చు. ఆ కంపెనీవాళ్ళు యీకారును తిరిగి ఎక్క డకు చేర్చాలో అక్కడకు చేరుస్తారు. అద్దెకుకూడా లభిస్తాయి కార్ల విషయంలో యీ సౌకర్యాలు. (ఈ పద్ధతి ఆంధ్ర దేశంలో సైకిళ్ళ విషయంలో మనం చూస్తున్నదే) సాధారణంగా సెకండ్ హేండ్ తర్డుహేండ్ కార్లనేవి వుండవు.

* * *

బజార్లో కార్లునిలుపుకుందుకు స్థలం వుండదు. పోతూనే వుండాలి అవి. సపోజ్, ఒకషాపులో పనివుంటే కారాపి పక్క నున్న ఒక యంత్రం దగ్గరకుపోయి అం దులో ఒక నాణెం వేస్తే అది పర్మిషన్ యిస్తుంది. 'ఇంతసేపు కారు అక్కడ వుంచుకోవచ్చు' నని. నిర్ణీత సమయానికి పని పూర్తిచేసుకుని రాకపోతే కారును అధికార్లు అక్కణ్నుంచి తొలగిస్తారు. తర్వాత ఫైన్ పడుతుంది. మరికొంత టైమ్ కావాలనుకుంటే అందుకు మరో నాణెం వెయ్యవచ్చు ఆ యంత్రంలో.

* * *

దినపత్రికల్లో రోజూ వందపేజీలు వుంటాయి. ఎవరికి ఏ సబ్జక్టు కావాలో అది చదువుకుంటారు. నెలాఖరున పాత పేపర్లు అమ్మేస్తే కొన్నఖరీదుకు మించే కిడుతుంది. యీ పత్రికల్లో ప్రకటనలు ఎక్కువ పేజీలను తినేస్తాయి. ఆరితేరిన అనుభవజ్ఞులు రాస్తూ వుంటారు వివిధ శీర్షికల్లో. ఈ పత్రికల్లోని సమీక్షలు చదివి సినిమాకి వెళ్ళడమో మానడమో నిర్ణ యించుకుంటారు. పాఠకులు. చిత్రం బాగుందని రాయడం జరిగితే అది హిట్, 'చెత్త అని రాస్తే అట్టర్‌ఫ్లాప్! అంతటి నిష్పక్షపాతమైన సమీక్షలు వస్తాయి వాటిలో.

* * *

ప్రఖ్యాతి చెందిన ఒకసంస్థ నిర్మించిన ప్రముఖ నటీనటులు నటించిన ఒకచిత్రం విపరీతంగా దెబ్బతింది. హాల్లో యిద్దరు మాత్రమే వున్నారు, అసలు టిక్కట్లు దొరకవని భయపడుతూ వెడితే. అందుకు కారణం ఆచిత్రం 'పది బాక్సాఫీస్ హిట్స్ అయిన చిత్రాల్లో భాగాల్నికలిపి గుదిగుచ్చి నిర్మించినట్టుగా వుంద'ని న్యూయార్క్ టైమ్స్ పత్రికలో సమీక్ష రావడమే! పాక్షిక దృష్టిగల రచయితకూ సమీక్ష లకూ స్థానం వుండదక్కడి పత్రికల్లో.

* * *

16 యం. యం. చిత్రాన్ని 35 యం. యం.లోకి 'బ్లోఅప్' చేస్తే రిజల్టు కరక్టుగా వస్తుందా అన్నప్రశ్నకు ఆదేశంలో అలాటి లేబరేటరీలు మూడేవున్నాయనీ, కాని 80 పర్సెంటు మాత్రమే రిజల్టు వస్తుందనీ చెప్పారు కొడాక్ అధికారి. చెప్పిన సమ యానికి వెళ్ళడం కుదరకపోయినా అర గంటసేపు అవకాశమిచ్చారు ప్రసంగానికి. 16. యం. యం. ను అమెరికాలో 35 యం. యం. కు 'బ్లోఅప్' చేసుకుంటే ఎంత ఖర్చవుతుందో ఆఖర్చుతో భారత దేశంలో 35 యం. యం. లోనే సినిమాలు తీసుకోవచ్చునన్నది తేలింది చివరకి!

* * *

తాగని వాళ్ళుండరు సాధారణంగా. అందరూ తాగుతారు లిమిట్‌గా. మన దేశంలో మాదిరి తాగితాగి రోడ్లమీదపడి అల్లరిచేసేవాళ్ళూ కక్కుకునేవాళ్ళూ వుండ రు. గాలించినా అలాటివాళ్ళు కనిపించరు. మనదేశంనుంచీ,మనఫిలిం పరిశ్రమనుంచీ అక్కడకువెళ్ళి అదేపనిగా తప్పతాగి రోడ్ల మీద తూలిపడ్డవాళ్ళని వాళ్ళు ఎంతో అస హ్యించుకున్నారు. అసహ్యించుకుంటారు. అక్కడున్న భారతీయులకుకూడా యిది 'సిగ్గుచేటు' గా కనిపించింది.

* * *

స్వర్గీయ కెన్నడీ అంటే మహాగౌర వమూ మమతా వున్నాయి ప్రజల్లో. ఆయన సమాధి నిడారంబరంగా వుంటుంది. ఏ విదేశీయుడూ కెన్నడీ సమాధిని సందర్శించకుండా పోలేడు. వైట్ హౌస్‌కు పాపులారిటీ వున్నంతగా అక్కడ అంతగా చూడదగ్గ వింతలేవీలేవు.

* * *

భారతదేశం నుంచి 27 గంటల ప్రయా ణం. కొంచెం టీడియస్‌గానే వుంటుంది ప్రయాణం. అక్కడ దిగిన తర్వాత ఆ ప్రజలూ ఆ హుషారూ ఆపనిలో నిమ గ్నతా ఆడిసిప్లిన్ సివిలైజ్డ్ జీవితాలూ ఒళ్ళు పులకరింపజేస్తాయి. మనదేశం ఎన్ని వందల సంవత్సరాలకు యీస్థితికి రాగలుగుతుంది? అనిపిస్తుంది. అక్కడ అంత అభివృద్ధికి కారణం జనభా తక్కువ (1975-76 లో వున్న జనాభాయే వుంది 77 లో కూడా. పెరుగుదలలేదు) ఉత్పత్తి ఎక్కువ. సరుకు నాణ్యతలో కాంపిటీషన్ జాస్తి. కష్టమర్‌ను పోగొట్టుకోడు ఎవడూ. కనుక 'కల్తీ'కి అవకాశం వుండదు.



కారుకి మైలేజ్ మీటర్లాటిది ఆశదానికి బొడ్డన్నది. ఎన్ని మైళ్ళు తిరిగిందో చెబుతుంది మైలేజ్ మీటరు. ఎంత 'టేలంటు' రాలిందో వివరిస్తుంది రమణి బొడ్డు. రసహృదయులకు తక్కువ స్థానాలతోబాటు బొడ్డుకూడా ఒక ప్రధాన కళాస్థానమే అన్నదేదో నిరూపించబోతోంది హలం భాస్కర చిత్రవారి 'మేలుకొలుపు'లో!

వార్తలు వ్యాఖ్యలు

మళ్ళీ మరోసారి కృష్ణ ముందుకు దూకాడు. తుఫాన్ బాధితులకు ముందూ వెనకా చూడకుండా అర్జంటుగా పదివేలు పంపించేశాడు. ఒకవైపు పట్నవాసం ఫినిషింగ్ స్టేజి. మరోవైపు గతంలో వెళ్ళిన సొంత చిత్రాలు అంతగా 'పే'చెయ్యలేదు. తను నటిస్తున్న చిత్రాల తాలూకు నిర్మాతలు (అతడి నిర్మాతలే కాదు, అందరూకూడా) అంత ఉజ్వలంగా లేరు ఆర్థిక వ్యవహారాల్లో. అసలు పరిశ్రమే డల్‌గా వుంది. ఈ పరిస్థితుల్లో కూడా 'రేపటి అవసరాల్ని గురించి' ఆలోచన రానివ్వకుండా పదివేలు తక్షణం పంపించెయ్యడం అంటే మాటలు కాదు. కాగా మరోసారి బ్రేవో అనక తప్పదు.

* * *

"అగ్రనటులు" అక్కినేనీ రామారావూ పన్నెండు కేంద్రాల్లో "తారల సమూహం"తో ప్రదర్శనలిచ్చి తోడ్పడతారట తుఫాను బాధితులకు. ముందుగా తాము కొంత స్వయంగా ఎనౌన్స్‌చేసి తర్వాత 'ప్రదర్శనలు' అంటే కాస్త బాగుండేది. అప్పుడే ప్రారంభమైంది ప్రజల్లో 'జోలె పట్టుకుని ఎప్పుడు తిరుగుతారు?' అన్న ప్రశ్న! ఈ ప్రశ్న ఎదురవడం ఏం ప్రతిష్టట అగ్రనటులకు? ఒక్కొక్కరు లక్షలాది సంపాదించుకున్నారు. కనీసం చెరో లక్ష యివ్వచ్చుగా?

* * *

పరిశ్రమలో లక్షలార్జిస్తున్న ఎందరో నటీమణులూ నటులూ వున్నారు. వారికి ప్రస్తుతం ఒక్కొక్కరికి వున్న చిత్రాల్లో చిత్రానికి 10 పెర్సెంట్ విరాళంగా ప్రకటించగలితే అదే కొన్ని లక్షలౌతుందే—ఆపని ముందుగా చేసి తర్వాత 'యాత్ర'కు బయలుదేరడం సమంజసం. కృష్ణా గుంటూరు జిల్లాలు సర్వనాశనమైపోయాయి. తక్కిన జిల్లాలుకూడా అంతోయింతో దెబ్బతిన్నవే. దెబ్బతిన్న ప్రాంతాలకువెళ్ళిదెబ్బతిన్న ప్రజలకు తోడ్పడవలసిందిగా ప్రదర్శనలు యివ్వడం ఏమంత ఉచితంగా వుంటుంది? తమకు తాముగా అందరూకలసి తెలుగు పరిశ్రమపేరుచెప్పి ఓపాతికలక్షలిచ్చి, ఆ తర్వాత ఏరాయలసీమకో తెలంగాణాకో 'యాత్ర' కు బయలుదేరడం సమంజసం కాదా? సొంతం కొంచెంకూడా కదపకుండా 'ప్రజాసేవ' చేస్తారు సినిమావారన్న అపఖ్యాతి సర్వదా అలాగేవుండాలా?

* * *

జమున తనచలనచిత్ర జీవిత రజతోత్సవ సందర్భంగా 'స్టార్‌నైట్' జరుపుకుంటోంది. తద్వారావచ్చే ఆదాయాన్ని తుఫానుబాధితుల నిధికి సమర్పిస్తుందట: ఇది సమంజసంగా వుంది. ఆమెకుపెద్దగా 'ధనాదాయం' వున్న చిత్రాల్లేవిప్పుడు-గతంలో పెద్దగా విలవేసుకున్నదీ చెప్పుకోదగ్గంతలేదు. పరిస్థితుల ప్రభావం ఆమెను ప్రస్తుతం అమ్మ అక్క వేషాల్లోకి దింపింది. ఇలా దింపకపోతే తనింకా హీరోయిన్‌పాత్రలకు పనికొస్తానన్న భావం పెంచుకుంటోందన్న అనుమానం ఏర్పడి వుంటుంది హీరోలకు! నిజానికి యింకా కొంతకాలం హీరోయిన్‌గా రాణిస్తుంది. ఆవిగ్రహంలో యిప్పటికీ ఆపొగరుంది. ఆమెతో హీరోలుగా నటించదగినవాళ్ళే ఆమెను అమ్మగానూ అక్కగానూ తీర్చిదిద్దేస్తుండగా నేనెందుకూరుకోవాలి అనుకున్నాడేమో కృష్ణ, తన శివాజీపాత్రకు 'అమ్మ' గా ఎన్నుకోబోతున్నాడు!

* * *

మంగళగిరివద్ద సొంత స్టూడియో నిర్మాణానికి స్థలం తీసుకున్నాడు హీరో కృష్ణ. స్టూడియో నిర్మాణం వచ్చేజనవరిలో ప్రారంభ మౌతుంది. 'దొంగల దోపిడీ పూర్తయిన తర్వాత సొంత స్టూడియోలోనే ఛత్రపతి శివాజీ ప్రారంభిస్తున్నాడు. వలభై యాభై లక్షలు ఖర్చవుతుంది. తను శివాజీగా నటిస్తాడు. భానుమతిగాని జమునగాని జిజియాబాయ్‌గా (శివాజీతల్లి) నటించవచ్చు. మొగల్ సామ్రాట్ ఔరంగజేబుగా జగ్గయ్యగార్ని అనుకుంటున్నారు. శివాజీకి కుడిభుజమైన మరో పాత్రలో బాలయ్య నటిస్తారట. మొత్తంమీద అల్లూరి సీతారామరాజు తర్వాత మరోపెద్ద వెంచరు యిది. అయితే ఆలిండియామార్కెట్ లభించే సబ్జక్టు గనుక ఆర్థికంగా ఆలోచనలోపడే విషయం వుండదు.

* * *

'పట్నవాసం' చిత్రం బహుపసందుగా తయారైంది. నవరసాలూ నించిన చిత్రమిది. కథతో జతకలిపిందిహాస్యం. ఆలనాడు సంసారం, మిస్సమ్మ వగైరా చిత్రాల్లో అక్కినేనికి ఒక తమాషా అయిన పేరొచ్చింది. హీరోలో హాస్యం పలికి కథనం చక్కగా పండింది. పట్నవాసంలో కృష్ణది ఆకోవకుచెందిన పాత్ర. హాస్యానికి రాజుబాబు వగైరాలు వున్నారు. కాని హీరో ప్లస్ హాస్యనటుడు కృష్ణ. ఇటీవల మంగళగిరిలోనూ అమరావతిలోనూ ఒకపాట చిత్రీకరించుకుని వచ్చారు. సుమారు లక్షరూపాయలు ఖర్చయింది. సొగ్గాడులో 'సొగ్గాడే' అన్నపాట చిత్రీకరణను ప్రేక్షకులు చూశారు. ఆ స్థాయిలో చిత్రీకరించబడింది యీ పాటకూడా. దాదాపు యాభై అరవై మంది గరల్సూ మరో యాభై అరవైమంది బోయిస్ పాల్గొన్న రసవత్తరమైన నృత్యసందర్భమిది. అందునా షూటింగు చూడ్డానికొచ్చిన లక్షలాది జనంలో నిశ్చితంగా ప్రశాంతంగా యింతచక్కని చిత్రీకరణ జరపడం సాధ్యమైన విషయంకాదు. దేవుడుచేసిన మనుషుల్లో బందరు వీధుల్లో తీసుకున్నంత రిస్కు తీసుకున్నారు నిర్మాతలు. శతదినోత్సవాలు ఖాయం. ఆతర్వాత సంగతి అదృష్టం.

* * *

కాలు జారి పడ్డంవల్ల విజయనిర్మలకు వీపు వెనుక భాగాన గల 'రిబ్' ... చిట్లింది. తత్కారణంగా మెడ వెనుక భాగంలో నరాలు కాస్త నలిగాయి. డాక్టర్లు నాలుగు వారాలు రెస్టు తీసుకోమన్నారు. అయినా మొండిఘటం గనుక అలా వుండే తన 'రౌడీ రంగమ్మ' చిత్రం తాలూకు షూటింగులు మూడు సెట్స్‌లో పూర్తిచేసింది. రౌడీ టైపు పాత్రల్లో యిదివరకే విజయనిర్మలకు తెలుగులోనూ తమిళంలోనూ మంచి పేరుంది. విచిత్ర కుటుంబం చిత్రాన్ని ప్రేక్షకులు యింకా మరచివుండరు. ఆద్యంతమూ ఆమె మొండితనమూ చిలిపిపొగరూ అమాయకతా కనిపిస్తాయి 'రౌడీరంగమ్మ'-చిత్రంలో!

* * *

దర్శకులు టి. కృష్ణ దర్శకత్వంలో తయారౌతున్న తాజాచిత్రంలో నటించడానికి హైదరాబాద్ వెళ్ళారు శోభన్‌బాబు. అక్కణ్ణుంచి సరాసరి ఊటీవెళ్ళి డి. వి. యస్. వారిచిత్రం షూటింగుల్లో పాల్గొంటారు. తుఫాన్ నిధుల్ని గురించి యిటు కృష్ణ, ఆటు అక్కినేని, రామారావు జమున వగైరాలు మాట్లాడుతున్నారేతప్ప శోభన్‌బాబు యిలాఅన్నాడనిగాని యింతిచ్చారనిగాని వార్తల్లేవు. యీవిషయంలోకూడా మౌనమే శరణ్యమా ఆయనకు! చిత్రాలు ఒకదానిమీద ఒకటి దెబ్బతింటున్నా, నిర్మాతల సంఖ్యతక్కువైనా చలించడంలేదు సరిగదా మరింత ఎక్కువరేటు అడిగిపుచ్చుకుంటున్నాడు. అదోరకం మనిషి. అర్థం కాదుమనకి ఊరందరిదీ ఒకదారి, ఆయనది ప్రత్యేకించి మరోదారి! చెప్పుకోదగ్గ చిత్రమేమిటంటే డి వి. యస్. రాజుగారు యాక్షన్‌పిక్చరు తియ్యడం, అందులో హీరోగా శోభన్‌బాబు నటించడం, దానికి దర్శకుడు విశ్వనాథ్ కావడం!

* * *

'పట్నవాసం' చిత్రంలో జయమాలిని క్లబ్‌డాన్స్ ఒకటివుంది. మరో పది జతలు కూడావున్నాయి బలంబలంగా దృఢందృఢంగా మొదళ్ళదాకా నగ్నంగావూగిస్తూ. కాగడాశర్మ సెట్‌లోకివెళ్ళాడు. జయమాలిని పిరుదులకుమాత్రం కాస్తచెడ్డీ అడ్డం వుంది. తక్కినదంతా షరామామూలే. షాట్ రెడీ అయేంతవరకూ జయమాలిని ఆచెడ్డీకీ చుట్టూ ఓతువ్వాలు చుట్టుకుంది సహజంగా ఆడదన్నతర్వాత కాస్తసిగ్గు అవసరమనుకుని. శర్మనుచూశాక మరింత సిగ్గెక్కువైనటుంది. అదోలాచూసిందిషాట్ రెడీ అయింది. ఆమె తువ్వాలు తీసెయ్యాలి! సిగ్గుగాచూసింది తీసేస్తూ. తప్పదుమరి అన్నట్టు చూపిచ్చాడుశర్మ. షాట్‌లో బాగా చేసిందిగాని-చూపంతా తనమొదళ్ళమీదా శర్మముఖంమీదా మాత్రమేవుంది. షాటైపోయినతర్వాత మళ్ళీతువ్వాలు చుట్టుకుని చక్కావచ్చింది. "నాతల్లే, నువ్వెందుకు సిగ్గుపడతావ్? మేముసిగ్గుపడాలి గాని" అన్నాడు శర్మ ఆకొంటెచూపుల్లోకి సూటిగాచూస్తూ!

ఎడిటర్స్ మెయిల్

(4 వ పేజీ తరువాయి)

కొచ్చిన ఖర్మమకుని 'జొ'నని ఒప్పేసుకున్నాను !

కొన్ని సినిమాల్లో హీరో,హీరోయిన్ నడుంమీద చెయ్యేసినప్పుడు ఆమె ఆచేతుల్ని తప్పిస్తుంది. ఎందుకని?

కొంతమంది ఏచెయ్యి ఎక్కడపడాలో అక్కడపడితేనే ఒప్పుకుంటారు. నడుంమీద ఇమీడియట్ సుఖం లభించదు కొందరికి !

పెమ్మరాజురామకృష్ణ—ఉండి

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఆంధ్రప్రభలు ఒకేయాజమాన్యానికి చెందిన పత్రికలు. కాని ఎక్స్‌ప్రెస్ సమీక్షలు ఘాటుగా వుంటాం. ప్రభ సమీక్షలు 'వీనులవిందుగామూ, 'కన్నులపండువు'గానూ వుంటాయి! కారణం?

ప్రభకు 'ప్రకటనలు' కావాలి. ఎక్స్‌ప్రెస్‌కి అక్కర్లేదు. అదీగాక ఇంగ్లీషులో తిట్టేతిట్లు తెలుగువాళ్ళకి చాలామందికి అందుబాటుకావుగనుక అంతగా యిబ్బంది పడరు మనవాళ్ళు !

తెలుగు రక్షానా మీమీద పరువునష్టందావా వేస్తే?

పరువున్నవాళ్ళు చెయ్యరాపని ! సూదికోసం సోదికెడితే.... అన్నట్టుగా వుంటుందాకధ !

ఒకపత్రికకు సభ్యతగల ప్రశ్నలే రాయాలట, ఎంతగా ఆలోచించినా దొరకలేదాక్కటీ. ఒక్కప్రశ్న సూచిద్దురూ?

ఫలానానటి ఫలానా హోటల్లో వ్యభిచరించిందని న్యూస్‌వేశారుగదామీరు—నిజంగా వ్యభిచరించడానికే వెళ్ళిందనడానికి ఆధారం ఏముంది అనిఅడగండి!

ఒక ఆడ సెన్సారుబోర్డు మెంబరు ఒక చిత్రంలో జయమాలిని సెక్సుదృశ్యాల్ని కట్‌చేయించింది అనుకోండి. ఆమెంబరూ యీ జయమాలినీ ఒకచోట కలుసుకున్నప్పుడు ఎలా వుంటాయి ఫీలింగ్స్?

జయమాలినికి ఏ ఫీలింగూ వుండదు. తనే దగ్గరెంత సరుకుందో ఆల్‌రెడీ ఎస్టాబ్లిష్ చేసుకుంది. యీ రెండు మూడు దృశ్యాలూ పోయిన యిబ్బంది వుండదు. ఇబ్బందల్లా ఆ మెంబరుకే. ఆమెకున్న విచూసీ తన ప్లాట్‌ఫారం చూసుకునీ తనమీద తనే పడుతుంది ఒక రకం విరక్తి ! సభ్యత గురించి ఆలోచించే ఆడమెంబర్లే వుండిచస్తే మాయిద్దరికధలో తడిసిన మంజులా యమగోలలో జయప్రదమీద హీరో గారి అఘాయిత్యాలూ చూపి వుండేవాళ్ళమా !!

కొందరు రచయితలకు ఆచేతిలో సిగరెట్టు వుం- గాని యీ చేతితో రాయలేరట. మీకూ వుందా ఆ అలవాటు?

అదొకటేకాదు, మరొకటికూడా వుంది. అంతవరకూ ముట్టని కొన్నిసరికొత్త ఫెళఫెళలూ పిటపిటలూ కూడా వుండాలి కళ్ళముందు. మీ మీదొట్టు, రాత పూర్తయేంతవరకూ మహా విగ్రహంగా వుంటాను! నమ్మండి !

తెలుగు నవలలన్నీ ఆడవాళ్ళే రాయడానికీ, తెలుగుపాటలన్నీ మగవాళ్ళే రాయడానికీ కారణం? ఆడవాళ్ళు పాటలు రాయడానికీ మగవాళ్ళునవలలు రాయడానికీ పనికిరారా?

ఆడవాళ్ళు పాడుకుందుకూ ఆడుకుందుకూ మాత్రమే పనికొస్తారు. పాడే పాటలో ఆడే ఆట మేళవించి రాయమంటే 'ఉహూ....! ముందు కానియ్' అంటారు. ఇక నవలలంటారా సభ్యతకూ సాంప్రదాయానికీ గీటురాళ్ళు ఆడవాళ్ళు. వాళ్ళ మనస్సుల్లో లేనిదంతా వూహించుకుని, అవసరమైతే అమ్మమ్మల్నీ నాయనమ్మల్నీ సలహాలడిగి రాసి పారేస్తారు పేజీలమీద పేజీలు! మనసమాజానికీ సొసైటీ లేడీలకూ కావలసింది అబద్ధం,వంచన, దగా, మోసం....యింతే ! తమకు అక్కర్లేకపోయినా అవి చదువుకుని ఆనందిస్తారు!

పిట్టా బాబూరావు—హుబ్లీ

ఒకాయన ఓయింట్లో అద్దెకుండి స్నేహితుడి పెళ్ళాంతో సంబంధం పెంచుకున్నాడు. ఇదితెలిసిన స్నేహితుడు కొంప ఖాళీచేయించినా ఆ'సంబంధం' మాత్రం అలాగే సాగుతోంది. అతడిభార్య అల్లరి చేస్తుంటే పనిగట్టుకుని రోజూ చితగ్గొడుతున్నాడు. పాపం ఆ యిల్లాలికి మీసలహా?

కొంతమంది ఆడవాళ్ళకి ధైర్యం వుండదు. వాళ్ళకేదిచెప్పినా వేస్టే. అనుసరించలేరు. ఒక్కరోజు కత్తిపీట తీసుకుని ఎదురు తిరగమనండి, లేదా సంబంధమున్న దానింటికివెళ్ళి టపటపా రెండందుకోమనండి! అదీ యిదీ కాకపోతే మొగుడు అక్కడకు పోయినప్పుడల్లా తన్నిక్కడ అంతకంటె సుఖంగా అన్నీ అనుభవించమనండి!

మీరొక అమ్మాయిని ప్రేమించి పెళ్ళిచేసుకుంటానని నమ్మించి, రెండేళ్ళు వాడుకుని తర్వాత యింకో అమ్మాయిని చేసుకున్నారు. ఆమె పెళ్ళిచేసుకోలేదు. ఎప్పుడైనా ఆ అమ్మాయి ఎదురైతే ఎలావుంటాయి ఫీలింగ్స్?

పెళ్ళాడతానని నేనెవర్తినీ వాడుకోను. వాడుకునేప్పుడు మాట్లాడను. మాట్లాడితేగదా 'మోసం' గురించిగాని నిజాయితీ గురించిగాని ప్రసక్తి వస్తుంది? నా పెళ్ళి నాయిష్టం వచ్చిన దాంతో జరగచ్చు. తర్వాత యీపిల్ల ఎదురైతే 'ఎక్కడికి పోదాం' అని అడుగుతాను మరోసారి పాత కధలకు చెందిన సౌండ్సు కొన్ని చిలిపిగా చెవిలో వూదేస్తూ. ఆడవాళ్ళని మోసం చెయ్యడం మహాపాపం!

జీతం చాలక అప్పులపాలయి వడ్డీలు కట్టి కట్టి విసిగివిసిగి వేసారిపోయి త్రాగుడుకి అలవాటుపడి జీవితాన్ని యీడ్చుకు వస్తున్న మధ్య తరగతి ఉద్యోగులకు మీరిచ్చే సలహా?

మధ్యతరగతి వాళ్ళయినా హెచ్చు తరగతి వాళ్ళయినా మగవాడి ఆర్థికపతనం ఆడదానివల్ల ఏర్పడుతుంది. భర్త సంపాదించిన దాంతో ప్లాన్డ్‌గా గుట్టుగా సంసారాన్ని నడుపుకోలేరు చాలామంది ఆడవాళ్ళు. ఇది చాలదు, అది చాలదు అంటుంటే ఫాల్స్‌ప్రిస్టేజ్ కోసమూ ఆడదాన్నిసంతృప్తి పరచడం కోసమూ అప్పుల పాలవక తప్పదు అతగాడు. ఆ పతనానికి కారణం అతడు మాత్రమే అంటుంది చివరికి ఆ ఆడదే! సమాజం తిడుతుంది 'బ్రతకడం చేతగాని చవట' అని. సమస్యకు పరిష్కారంగా త్రాగుడుని ఎన్నుకునే భీరువు మరింతగా నాశనమై పోతాడు భవిష్యత్తులో. త్రాగుడన్నది సుఖానికి కారణం కావాలిగాని దుఃఖానికి ఉపయోగపడకూడదు. మరింత కష్టపడమనండి, మరింత సంపాదించమనండి. అప్పులు తీర్చేసి గతం చెప్పిన 'బుద్ధి'తో భవిష్యత్తును బాగుచేసుకోమనండి!

మిమ్మల్నెవరయినా యెప్పుడైనా ఎక్కడైనా ప్రత్యేకంగా సన్మానించి దుశ్శాలువ కప్పిన సంఘటన ఏదైనా జరిగిందా?

సూళ్ళూరుపేటలో జరిగిందొకసారి. అది అక్కడే ఆక్షణంలోనే మరో మిత్రుడికి కప్పేసి అతణ్ని కాస్త పొగిడేసి చక్కావచ్చేశాను. అలాటివి యింటిదాకా తెచ్చుకోకూడదు !!

భాగేశ్వరరావు—సేలం

భలేఅల్లుడులో నాకు శారదలో కొత్తఅందాలు కనబడ్డాయి, ఎందుకంటారు?

అణువు అణువునా ప్రతిభాగమూ ఏదో కాస్త పెద్దదైనట్టూ అన్నీ అంతటా పక్వానికొచ్చినట్టూ ఒళ్ళంతా రసగుల్లాకుచెందిన పాకంలా నిగనిగలు కులికింది. సరైన పదునులో పడింది శరీరం. నాకూ అలాగే అనిపించింది!

హైదరాబాద్ అనగానే తమరికి సుల్తానా బేగమ్ గుర్తుకొస్తుంది. అంతనగరంలో మీకు తెలుగుదే కనబళ్ళేదా



హార్టున్న వాళ్ళకే వస్తుంది హార్ట్ ఎటాక్. అక్కినేనికి హార్టుందన్న అనుమానమేదో ఏర్పడి వుంటుంది వాణిశ్రీకి. ఎంత లేనివాడికైనా పొట్లకాయంత పుట్టుకొస్తుంది హార్టు ఆకూర్చున్నతీరూ పెంచుకున్న సొగసులూ చూశాక. ఈ డాక్టరుగారు ఆ పేషంటుకి ఏకొత్తజబ్బు సృష్టిస్తుందో 'చిలిపికృష్ణుడు' లో చూద్దాం!

ఎడిటర్స్ మెయిల్

స్వర్గానికెళ్ళినా స్వరలక్ష్మేనా ఖర్మ ! సుల్తానా పొడుగుల్లో ఒకరకం తీపి తీపి సాగుతుంది. మర్నాటికూ-డా రుచిరుచిగానే వుంటాయి మన పెదవులు !

మనతెలుగు సినిమాలు రానురాను మరీ దిగజారి పోతున్నాయి. ఏమంటారు ?

ఎంత 'దిగజారిపోయినా' వుండవలసిన చోటెక్కడో కాస్తగట్టిగా బింకంగా వుంటేచాలు 'అంతేచాలు' అనిసరి పెట్టేసుకుంటున్నారు మనవాళ్ళు !

కె. ఎస్. రావు—రాజోలు

నవ్వే నవ్వే పడుచుపిల్ల సడన్‌గా నవ్వడం మానేసి బేలగాచూస్తే దాని అర్థం?

అర్థంలేదు గిర్ధంలేదు, ఆమె చూసేలా మీ చూపులతో సెంటర్ కొటేసుంటారు. వున్నట్టుండి సడన్‌గా తినే షాక్‌కి గుర్తు అది!

జరీ అంచు పట్టులంగా వేసుకుని కొత్తలు కనిపించేలా ఎదురుగాల్లోపోతూ మళ్ళీ క్రిందిదాకా ఓణీ సవరించుకుంటుందెందుకు కాలేజీపిల్ల?

దిష్టిదోషం తగలకుండా! మీ చూపు అక్కడ పడుతోందనిపించి నప్పుడే ఆ చెయ్యి వున్నట్టుండి ఆ ఓణీని అలా లాక్కుంటుంది అడ్డంగా!

తణుకు వచ్చానన్నారు. ఇలాటిఘట్టాలు ఎదురవలేదా మీకు?

బాగా ఎదురయాయి.నడుంక్రిందనుంచి క్రమంగా ఎదిగిన వెడల్పులూ మెత్త మెత్తగా నునుపునునుపుగా ఎదిగిన వెనకలూ బలంగాఎదిగిన కాళ్ళూ మొదళ్ళూ స్పష్టంగా కనిపించాయి అనేకచోట్ల. ముఖ్యంగా మా 'జయప్రద' లో మరీను! ఒళ్ళంతా ఏదోలా ఝల్లుమనేది పొడుగులు సాగుతూ, పువ్వుల పరికిణీలో అలా ఎదురుగా కొంటెచూపులు చూస్తూ తీపినవ్వులు నవ్వుతూ నిలబడితే. అవకాశందొరుకుతుందన్న ఆశవుంటే తిరిగి రైలెక్కేవాణ్ణికాను, నమ్మండి!

"ఆ తర్వాత యిరవై రూపాయలు చేతిలో పెట్టాను పనిపిల్లకి" అన్నారుమొన్న! దానర్థం ఆమనిషి ఆర్థికదరిద్రం వల్లమాత్రమే మీకు లొంగిందని గుర్తించలేరా ? పైగా గొప్పసుఖమిచ్చిందని బుకాయింపా ?

అందరికీ వుంటుంది ఆర్థిక దరిద్రం అంతో యింతో. అలాగే ఆమెకూవుందచ్చుగా అంతవరకూ కాస్తోకూస్తో సుఖ దరిద్రం!

భానుమతి భానుమతి అంటారు. ఇంకా ఎక్కడుంది భానుమతిలో గ్లామరు ? అర్థంలేకుండా లావెక్కిపోయి వయస్సుముదిరిపోతే ?

గంగకెన్నేళ్ళు ! గోదావరికెన్నేళ్ళు ?



తుఫాన్ తగ్గిన తర్వాత ప్రశాంతత యిది. తుఫాన్ ఏ ప్రాంతాల్ని తీవ్రంగా దెబ్బతీసుంటుందన్నది 'ఏరియల్‌సర్వే' చెయ్యగలిగిన వాళ్ళెవరైనావుండి పరిశీలించగలిగితేతప్ప ఖచ్చితంగా చెప్పలేం. అక్కడక్కడ కాస్త 'నొక్కులు' తప్పితే పెద్దగా నష్టపోయిందేదీ వుండి వుండదు! 'మొరటోడు'లో సత్యనారాయణ జయసుధ!

పవిత్రంగా ములగడంలేమా మరీ లోతుకుపోకుండా ! హంపీశిథిలాల్ని ఆప్యాయంగా చూడ్డంలేదూ పురాచరిత్రల్ని ప్రశస్తంగా నెమరువేసుకుంటూ ! ఒక్కొక్కచోట వయస్సును గ్లోరీఅధిగమించి కూర్చుంటుంది ! కాదనలేరుగా !

విజయభానుకు కొట్టొచ్చినంత పెద్దపెద్ద స్పేర్‌పార్ట్సు పుష్కలంగా వుండగా ఆమెకు మూసివాయనపు పేరంటాలు వేషాలిస్తారేమిటి అర్థంలేకుండా చీరకట్టి మన నిర్మాతలు ?

అంతేకావాలి అలాటి పిసినిగొట్లకు ! మనం సమర్థించవద్దు అనవసరంగా. ఆమెకు కొట్టొచ్చినట్లు కనబడే స్పేర్ పార్ట్సు ఏవీలేవు. శుద్ధ ప్లాట్‌ఫారం! చల్లారిపోయిన పెసరట్టు! యింకా.... యింకా.... !!!

విజయభానుకి పెళ్ళయిందా ? భర్త పేరేమిటి ?

నాకుతెలియదు. ఆలాటి పిసినిగొట్లకు పెళ్ళికాకూడదు! అవదుకూడా !

తను ఏతప్పూ చెయ్యకపోయినా అస్తమానూ పెళ్ళాం అనుమానానికి గురిఅయే భర్తకూ మీ సలహా ఏమిటి ?

ఎలాగూ అనుమానిస్తోందిగదా, నిజంగాచేసినా అంతేకదా ! కానివ్వమనండి ఛాన్సంటూ ఒకటి ఏదైనా ఏడిస్తే. ఓ రోజురాత్రి నన్నుదింపిరమ్మన్నాడు డ్రైవర్ని ఓ నిర్మాత. నాకు ఓచోట ఓ అర్ధగంట పనుంది. అది చూసుకుని దిగిపంపిస్తాను బండి అనిచెప్పాను. అక్కడ రెండురౌండ్లు అయాయి. దార్లో ఓయింటిదగ్గర కారాపి ఛాన్సు 'గ్యారంటీ చేసుకుని, మరోచోటకు పోయి ఓహాఫ్ పత్రమన్నాను డ్రైవర్ని. అతను పట్టుకొచ్చి నాకిచ్చి నిద్రపోయాడు కార్లో. లోపల నాపనినేను ఓ గంట చూసుకుని బయట కొరుంచుకున్నా నన్న సంగతిమరచిపోయి రిక్షాఎక్కి కొంపకు చేరుకున్నాను. మర్నాటి ఉదయందాకా నిద్రపోయాడు ఆడ్రైవరు అక్కడేపాపం ! ఈలోగా తెల్లవార్లూ ఆకారు ఆపిల్లకొంపముందున్న సంగతి తెలిసిపోయింది నిర్మాతగారి భార్యకు. అందుకుతగ్గట్టుఆనిర్మాత మరెక్కడికో పోయాడు ఆ రాత్రంతా ! అంతేసంగతులు ! నామొగుణ్ణి వల్లోవేసుకుంటావా పెంటముండా అంటూ వచ్చిపడింది యీపిల్లకొంపమీదకి! బలేబాగుంది ఆ తమాషా !!

బచ్చు వీర్రాజు—రాజమండ్రి

ఈ మధ్య నేరోగేజ్ హీరోయిన్స్ బ్రాడ్‌గేజ్ హీరోల కాంబినేషన్ జాస్తీ అయిపోయిందేమండీ ?

ఉండాలి ఆ మాత్రం లైట్‌నెస్ రొమేన్స్ అన్నాక. హీరోయిన్స్ బ్రాడ్ అయి హీరోలునేరో అయితేనేకదా తంటా !

అప్పుడు మూగమనసులు హిట్టయాక అందరూ గోదావరి మీద పడ్డారు. రేపు దొంగలదోపిడీ హిట్టయితే ?

గుర్రాలమీద పడతారు ఆడో మగో కూడా తెలియకుండా !

మీరు అంతగా కలవరిస్తున్న కనకదుర్గ ఫొటోను యీ మధ్య ఓ వారపత్రిక ప్రముఖంగా ప్రచురించింది. ఆ యింజన్ను మీరు కంట్రోల్ చెయ్యగలరా?

రేస్ హార్స్‌మీద కూర్చున్న జాకీకి హార్స్ ఏసైజంటే ఏమిట్ట ? !

మెరకవీధి అన్నపదం చివరికి సత్యానంద్ మాటల్లో (ఆమెకథ)కూడాదొర్లింది. గమనించారా కాగడా మహత్యం ?

మన నిఘంటులోవున్న కొత్తదాపలన్నీ ఒక్కొక్కటే కాజేస్తున్నారు ఒక్కొక్కరూ !

ఎస్. ఎస్. మూర్తి—శ్రీరాంపురం

మాచుట్టాలింట్లో పిటపిటలాడే శ్రీప్రియలాటి పనిపిల్ల ఒకత్తివుంది. వారానికొకసారైనా నేనక్కడకువెడతాను. అమెనాకేసి ఒకటిరెండుసార్లు అదోలాచూసి పనిలో నిమగ్నమైపోతూ వుంటుంది.చుట్టాలకొంప అయిపోయిండి. ఏంచెయ్యను ?

మా ఒదినగారొకావిడుంది (వరసకి). వాళ్ళింట్లో పనిమనిషి బాగుండదు. ముసల్ది కూడా. నీరసం ఎక్కువ. పక్కింట్లో ఓమంచి పడుచుపిల్ల పని చేసేది. పెట్టుకుంటే అలాటి పిల్లను పెట్టుకో శుభ్రంగా హుషారుగా చేస్తుంది పని అన్నాను! అంతే. యీవిడ ఆపిల్లను కాంపౌండు గోడ దగ్గరకు పిల్చి ఏం మంత్రం వేసిందో యేమోగాని అక్కడ పనిమా యీకొంపలోకి దూరేసింది. ముసలి దానికి ఉద్వాసన! తర్వాత కొన్నాళ్ళకి పసిగట్టేసింది ఒదినగారు దాని ఫాన్సీ చీరలూ తలనిండా పువ్వులూ నాకేసి విసిరే ముసిముసి నవ్వులూ. దాన్నో రోజున బయటకు పొమ్మంది. తిడుతుందేమో అనుకున్నా నా దగ్గర కొస్తుంటే. "వెధవబుద్ధి నువ్వూను, అంత అవసరమనుకుంటే హాయిగా నేనులేనూ" అంది! తెల్లబోయానుగాని యిదే హాయి అనిపించిందాతర్వాత. మనసుండాలేగాని మార్గం దొరక్కపోతుందా ! ఉపయోగించండి కాస్త !

ఎడిటర్స్ మెయిల్

వి. కె. హరినాథ్—వరంగల్

మనుషులుచేసిన దొంగలలో రావుగోపాల రావు అన్నీ విడో కేసులే చేబడుతూ వుంటాడు. కారణం?

అడ్డొచ్చే వాడుండడు. అదీ యిదీ ప్రశ్నించేవాడుండడు. పైగా ఆవు రావురుమంటూ వుంటుంది అసల్ది. నడివయస్సు విడోలు నిఖార్సైన సుఖాలిస్తారన్నాడు ఆ మధ్య రాజమండ్రీలో ఓ లాయరుగారు! నిజంచెబుతున్నా—మనకి తెలియదాయచి!!

దీప ముద్దబంతి పువ్వులా వుంటుంది. జయప్రద గులాబిలా వుంటుంది. మరి మీ సువిశాల సౌష్టవాల సుందరి మంజుల ఎలా వుంటుంది?

ఆ పువ్వు పేరేమిటో నాకు తెలియదు గాని అచ్చు పూర్వకాలపు గ్రామఫోను గొట్టంలా వుంటుందే—ఆ పువ్వులా వుంటుంది, దీనికి మొదలెక్కడ అన్నది అర్థం కాకుండా!

జయసుధ జయప్రదల జాకెట్ల సైజులు చూశాం. మీ మంజుల సైజులు కూడా యివ్వకూడదూ కాగడాలో?

కాగడా సైజు పెంచాలి. అది సాధ్యం కాదిప్పట్లో!

పేరూరు సుబ్రహ్మణ్యం—అనంతపూర్

సంగీత జయలక్ష్మి—బరువుభారాల్లో ఎవరెక్కువ ఆకర్షిస్తారు?

ఈ టెస్టులో నా ఓటు జయలక్ష్మికే. వెడల్పైన, ఆ పెదవుల్లోనూ విశాలంగా ఒంపులు దిద్దుకున్న ఆ పిరుదుల్లోనూ ఏదో అయస్కాంతశక్తి వుంది, అందచందాల్లో సంగీతకు దీటు కాక పోయినా!

కుసుమ—కోమలి రోజారమణిపై మీ అభిప్రాయం?

ఏదైనా పక్వమయేంతవరకూ చెట్టు నంటిపెట్టుకుని వుంటేనే అందం! రాలిపోయిన పిందె!

శుభ జయమాలినిలా డాన్సర్‌గా మారితే ఎలా వుంటుంది?

గొప్ప ధాట్! ఆఒళ్ళూ వెడల్పులూ విశాలమైన సౌష్టవాలూ ఓ హిట్ పిక్చర్ను సృష్టిస్తాయి మీకొచ్చిన ధాట్ ఏ నిర్మాతకొచ్చినా! బట్ట విప్పగానే సరిగాదు—విప్పిన తర్వాత కనబడేవి కూడా వున్నప్పుడే అందం!

జమున అర్ధనగ్నంగా నటించదా?

ఇప్పుడు నటించవచ్చు. నేను ప్రయత్నిస్తాను, పత్రండి ఓమూడు లక్షలు!



వయస్సుతో జతపడి క్రమక్రమంగా ఎదిగిన యెదుగుదలలో ఒక విధమైన పరిపక్వతా ప్రత్యేకాకర్షణా కనిపిస్తాయి చక్కని విశాలమైన ముఖానికీ బలంగాఎదిగిన భుజాలకూ తగినట్టుగా సమున్నతంగా సుందరంగా పెంచుకుంది శారద తక్కిన యెత్తులన్నిటినీ. ఇంద్ర ధనుస్సులో చూతచ్చు యీ అందాలపోజు!

సుదర్శన్—భీమవరం

మీకెప్పుడైనా రైల్లో లక్కీఛాన్సు తగిలిందా?

రెండు మూడుసార్లు తగిలాయి. ఓసారి నేనే సాధించుకున్నాను విజయవాడలో. ఫస్టుక్లాస్‌లో 'కుపే' దొరికింది అదృష్టవశాత్తు! కాని అందులో నేను ఒక్కణ్ణే. రెండో బెర్తుకి ఎవరేనా దొరికితే బాగుండునని చూస్తున్నాను. అప్పుడప్పుడు ప్లాట్‌ఫారంమీద యీ చివర్నించి ఆచివరకు తిరిగితే చక్కగా దొరికి పోతుందో చిన్న పెట్టొకటి చేత్తో పట్టుకుని పెర్‌ఫెక్టు ప్రయాణీకురాల్లా. అదృష్టం, దొరికిందొక మిడిల్ ఏజ్డ్ లక్ష్మీకాంతం. గూడూర్లో దిగిపోయింది పెట్టితోసహా తర్వాత. బాగా చదువుకుంది. మంచి 'కంపెనీ' యిచ్చింది. టిక్కట్టు ఖర్చుకాక, మరొక కాగితం ఖర్చయింది. అంతే. పదిపది హేను రోజారమణిమార్కు పింపుల్సు వున్నా తెల్లగా నాజూకు నాజూగ్గా పొడుగు పొడుగ్గా హాయిగావుంది. "ఫస్టు క్లాస్ అని ఆశపడ్డాను, ఇది నావ్యాపారంకాదు" అంది తర్వాత. నిజమే పాపం అనిపించింది నాకూ తర్వాత!

అవును కాదు అని మాత్రం చెప్పండి. సిరిసిరిమువ్వకంటె గొప్పదా క్షేత్రయ్య? కేకికీ కాకికీ మల్లెకూ ఉల్లికీ పోలికెక్కడిది?

మీకూ అక్కినేనికీ చాలా దగ్గర పోలికలున్నాయి. ఇద్దరూ చదువుకోలేదు. కాని యిద్దరికీ పేరు ప్రఖ్యాతులున్నాయి. గమ్మత్తుగా లేదూ?

గట్టిగా అనకండి! ఆయన కుళ్ళి కుళ్ళి కృశిస్తారు మరికొన్నాళ్ళు. ఇప్పటికే బాధపడుతున్నారు 'బాల్డ్ హెడ్డూ కళ్ళజోడూ నావికావు ఆయన్ను చూసుంటుంది మీఫ్రెండ్" అని నేనన్నందుకు!

చందా రవీందర్—వెల్ది

తారల్ని బొమ్మల్లో చూసే పిచ్చెక్కిపోతూ వుంటారు కొందరు. వారికి రోజూ నిద్రపట్టదు. ప్రతి తారనూ ఎంతో లోతుగా చూసి వూహించి వర్ణించే మీకు ఎలా నిద్ర పడుతుంది రాత్రిళ్ళు?

రాత్రీ పగలూ అన్నవిలేవు మనకి. ఇక్కడ ఆ ఆభ్యంతరాలేవీ వుండవు. కాఫీ కప్పులతో సమానం మరీ కొందరికి!

కె. ఎస్. రావు—రాజోలు

అవుట్‌డోర్ షూటింగులు కారణంగా యక్కడ అయనవాళ్ళ కొంపల్లోకూడా "సినిమాసుఖాలు" పెరిగిపోయాయి. బసలు మా యిళ్ళల్లో యిస్తామంటే మాయిళ్ళల్లో యిస్తామని పోటీ పడుతున్నారు ముష్టివాళ్ళకి ఏనాడూ మూడు పైసలుకూడా విదపని వాళ్ళెందరో! కామెంట్ ప్లీజ్?

హరనాథ్ బాగున్న రోజుల్లో అతడు రసికుడన్న వార్తకూడా బాగా ప్రచారమైంది. నాకు తెలుసు రోజూ కనీసం నలుగురొచ్చేవారు వంకలేం చెప్పేవారోగాని కొంపల్లో! మనవాడు శుభ్రంగా ఉతికి యిస్త్రీచేసి, మరీ రష్ ఎక్కువైతే నాలాటి స్నేహితుల్ని పిల్చుకునేవాడు కంపెనీకోసం! సినిమా సుందరీమణులమీద మగవాళ్ళకెంత కోరికుంటుందో సినిమా నటులకూ అంత డిమాండుంది ఆడవాళ్ళలో. రాగా పోగా 'నేను దాని దగ్గరకు పోయాను' అని గర్వంగా మగవాడు చెప్పుకున్నట్టుగా ఆడది చెప్పుకోలేదు కొంపలారిపోతాయి గనుక. హరనాథ్ రోజులకంటె యీ రోజులు మరింత ముదిరాయి. అది నిజం!

వనిత తనంత తావలచి వచ్చిన....అంటారు. ఆ సుఖమే సుఖం అంటారు. అలాటి వలచి వచ్చిన సుఖం. మీకెక్కడైనా తగిలిందా?

వలచి రాకపోతే మన దగ్గరేముందట రాబట్టుకుందుకు? మనం పుచ్చుకోకుండా వుంటే చాలు. ఓ అమ్మాయి దగ్గర అయిదొందలూ మరో మదవతి దగ్గర వెయ్యీ తీసుకున్నానోసారి. యింకా తీర్చలేదు! వాళ్ళకి తెలుసు ఎవర్ని గురించి అంటున్నానో! ఏం చెయ్యను — 'యివ్వగలుగుతున్నా'నే గాని అప్పు తీర్చలేకపోతున్నాను!

అక్కినేని మీద అఖండమైన 'ఆశ' వుండేది పూర్వం ఆడ ప్రేక్షకుల్లో. ఇప్పుడు కొంత తగ్గింది. శోభన్‌బాబు కృష్ణ వగైరా యువ నటులు రావడమేనా యిందుకు కారణం?

అది కొస్త కారణం. కాని, యీ క్షేత్రయ్యలూ తుకారాంలూ రాజా రమేష్‌లూ వెయ్యద్దయ్యాబాబూ, హీరోయిజం పోతుంది అని మొత్తుకున్నాను. 'మంచి' మాట వినే అలవాటున్న వాడు కాదాయన నాలాగే!

ఏం చేస్తోంది మీ సువిశాల సౌష్టవాల రంభ మంజుల? ఆమెను గురించి వర్ణించడం తగ్గించారే?

ఎన్నో పేజీ రాస్తున్నావని అడిగితే పదో పేజీ పూర్తవుతోంది అంటున్నాను యీజవాబు రాస్తూ. ఇంక అక్కడ పారెయ్ అంటోంది బోర్లా పడుకుని నొక్కులకు లొంగని అంతంత ఎత్తుల్ని పరుపుకు వేసి రుద్దుతూ, దన్‌లపెల్లోల్లాటి వెనకల్ని తీపితీపి తిమ్మిరెక్కేలా కదులుస్తూ, లింగా తొలగిపోయేలా మోకాళ్ళదాకా కళ్ళు పైకెత్తి!

Printed by M. Mallikarjuna Rao at Bhanodaya Printers, No. 18, 1st Cross Street, C.I.T. Nagar, Madras-35.
Editor: K. Kameswara Sarma, Phone: 442036. Publisher: DOCTOR Phone: 441316, 443965.

KAGADA 1-12-77 16 R. N. No. 8223/57 REGD. No. M. 7567. Re. 1

కాగడా

అమ్మ, అక్క పాత్రలకు పోతున్న జమున
ఆరున్నరకి పెరిగారట నటరత్న గారు
మూడులోనే ఉండాలా మరొకాయన? వ్యాఖ్య
మొగలు సామ్రాట్టుగా కళావాచస్పతి జగ్గయ్య



చిన్నపిల్లగనుక కన్నెపిల్ల భావాన్ని కళ్ళతో వెల్లడించగలిగిందిక్కడ జయప్రద. పదేళ్ళు పోయాక యీ 'భాష' రమ్మన్నారాదామెకు. తలుపులూ ద్వారబంధాలూ సహజంగా ఉపకరించే చాటుమాటు సాధనలీచూపుకు! భాస్కరచిత్ర వారి 'మేలుకొలుపు'లో చూడచ్చు యీ చూపు!

అక్కినేనికి 45 రోజుల పాటు పనిలేదు